విశాఖపట్టణం
మంగళవారం 30 సెప్టెంబర్ 2025

For a pure tomorrow..

# జయ జయహే

jayajayahey.in సంపుటి: 8 సంచిక: 241 వెల: రూ.5/- పేజీలు: 12

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## నీ బహుమతి నాకెంతో ప్రత్యేకం

ఆ క్యాప్ నాకు గిఫ్ట్ ఇవ్వాలనుకోవడం సంతోషకరం

ఇక్కడకు రాగానే నీ చేతుల మీదుగానే తీసుకుంటా

క్రికెటర్ తిలక్ వర్మపై మంత్రి లోకేష్ పోస్టు



2

## ఆలయాలు నిర్మిస్తే
# మీకేం ఇబ్బంది?



మీ హయాంలో గుడులుపై దాడులు చేసారు

హిందువులను కించపరచడమే పనా

జగన్‌పై బీజేపీ అధ్యక్షుడు మాధవ్ మండిపాటు

షర్మిల గుడికి ఎప్పుడైనా వెళ్లారా అని నిలదీత

**ప్రత్యేకప్రతినిధి, జయజయహే**

మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అధికారంలో ఉన్న రోజుల్లో అనేక దేవాలయాలపై దాడులు జరిగాయని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో ఆలయాలు నిర్మిస్తే మీకేంటి ఇబ్బందని ఆయన ప్రశ్నించారు. టీటీడీ నిధులను ఆలయాల నిర్మాణం, ధార్మిక సంస్థల నిర్మాణం, ధూపదీప నైవేద్యాల కోసం ఉపయోగించుకుంటున్నారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం టీటీడీలో 434 గదులు కూల్చి రూ.600 కోట్లు ఖర్చు చేశారని మండిపడ్డారు. దేవాలయాలను కించపర్చడంలో దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి కుటుంబం మొదటి నుంచీ ఇదే వైఖరి ప్రదర్శిస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ పరిపాలనలో జరిగిన అవినీతిపైనా విచారణ జరుగుతోందని ఆయన చెప్పుకొచ్చారు. కూటమి నేతృత్వంలో మంచి పాలన జరుగుతోందని మాధవ్ తెలిపారు. డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వడం మంచి పరిణామమని పేర్కొన్నారు. అందుకు కృషి చేసిన మంత్రి ..మిగతా 2లో

## ఇంద్ర కీలాద్రిపై 25 కోట్లతో
# అన్నప్రసాద భవనం

27 కోట్లతో ప్రసాదం తయారీ పనులు

మూడు నెలల్లో పూర్తి

కనకదుర్గమ్మ వారికి పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు దంపతులు



**విజయవాడ జయజయహే:**

ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగు తున్నాయి. అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం కావడంతో శ్రీ సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రభుత్వం తరపున సీఎం చంద్రబాబు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. దుర్గమ్మ వారి దర్శనానికి సాధారణ భక్తులకు ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. భక్తుల కోసం నిర్మిస్తున్న అన్న ప్రసాద భవనం మరో ఆరు నెలలో పూర్తవుతుందని చెప్పారు. సోమవారం ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో కొలువు తీరిన శ్రీ దుర్గమ్మ వారికి సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం దేవాలయం బయట సీఎం చంద్రబాబు విరీడియాతో మాట్లాడుతూ రూ.25 కోట్లతో 1500 మంది భక్తులు భోజనం చేసే విధంగా అన్న ప్రసాద భవనం నిర్మిస్తున్నామన్నారు. రూ. 27 కోట్లతో మూడు నెలల్లో ప్రసాదం తయారీ కేంద్ర పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. అలాగే రూ.5.5 కోట్లతో ప్రధాన ఆలయం వద్ద పూజా మండపానికి సంబంధించిన నిర్మాణ పనులు చేపట్టామని చంద్రబాబు నాయుడు వివరించారు. సతీసమేతంగా ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. చినరాజగోపురం వద్ద స్థానాచార్యులు శివ ప్రసాద్‌శర్మ సీఎంకు పరివేష్టం కట్టారు.



## భారీ బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు

అతిపెద్ద జానపద నృత్యంగా, అతిపెద్ద బతుకమ్మగా రికార్డులు

ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుక

హాజరైన మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్, పత్యేకప్రతినిధి, జయజయహే:**

హైదరాబాద్ సరూర్‌నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించింది. అతిపెద్ద జానపద నృత్యంగా, అతిపెద్ద బతుకమ్మగా రికార్డు సృష్టించింది. గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా సరూర్‌నగర్ స్టేడియంలో సోమవారం బతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. 63 అడుగుల ఎత్తయిన భారీ బతుకమ్మ ఏర్పాటు చేశారు. ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు హాజరయ్యారు. భారీ బతుకమ్మ చుట్టూ మహిళలు లయబద్ధంగా ఆడారు. మంత్రి సీతక్క బతుకమ్మ పాట పాడి అలరించారు.



## ఎంపీ మిథున్ రెడ్డికి
# బెయిల్

మంజూరు చేసిన ఏసీబీ కోర్టు

లిక్కర్ స్కామ్‌లో ఏ-4గా ఎంపీ

నిందితులకు వరుసగా బెయిల్



**ప్రత్యేకప్రతినిధి, జయజయహే :**

లిక్కర్ స్కాంలో కీలక నిందితుడిగా ఉన్న రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది.గతంలో ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు మధ్యంతర బెయిల్ ఇచ్చిన కోర్టు తాజాగా రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. రెండు లక్షల పూచికత్తుతో..రెండు ష్యూరిటీలు సమర్పించాలని.. వారానికి రెండు సార్లు విచారణకు హాజరు కావాలని షరతులు విధించింది. లిక్కర్ లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డిని సిట్ జులై 19, 2025న అరెస్ట్ చేసిం. ఏ -4గా ఎఫ్ ఐ ఆర్ లో నమోదు చేశారు. 2019-2024 మధ్య వైసీపీ హయంలో న రూ. 3,500 కోట్ల లిక్కర్ స్కామ్ జరిగిందని సటిట్ కేసు పెట్టింది. సిట్ చార్జిషీట్ల ప్రకారం మిథున్ రెడ్డి లిక్కర్ పాలసీ రూపకల్పన, అమలు, లంచాల సేకరణలో ముఖ్య పాత్ర పోషించాడు. స్కామ్‌కు మస్టర్ మైండ్ కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ( తో కలిసి చేశారని సిట్ తెలిపింది. మిథున్ రెడ్డి డిస్టిలరీలు , లిక్కర్ కంపెనీల నుంచి నెలకు రూ. 50-60 కోట్ల ..మిగతా 2లో

## విశాఖలో పార్టనర్‌షిప్ సమ్మిట్



నవంబర్ 14, 15 తేదీల్లో నిర్వహణ

సీయోల్‌లో పెట్టుబడుల శాఖ రోడ్ షో

హాజరైన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**ప్రత్యేకప్రతినిధి, జయజయహే**

గత ఏడాది కాలంలో ఆంధ్రప్రదేశ్ 156 ప్రాజెక్టుల ద్వారా రూ. 10 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులను సాధించడంతో పాటు దాదాపు 8 లక్షల కొత్త ఉద్యోగాలను రాష్ట్ర ప్రభుత్వం సృష్టించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు, భవనాలు,పెట్టుబడులు శాఖల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వెల్లడించారు. ఇది కేవలం సంఖ్య మాత్రమే కాదని.. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారులు ఒక గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌పై ఉంచిన విశ్వాసానికి ప్రతీక అని ఆయన ..మిగతా 2లో



## నిరసన సెగ

హోం మంత్రి అనితను అడ్డుకున్న మత్స్యకారులు

బల్క్ డ్రగ్ పార్కు భూ సేకరణపై ఆందోళన

2

## విదేశీ సినిమాలపై
# 100 శాతం సుంకం



2

ట్రంప్ సంచలన నిర్ణయం...

ట్రూత్ సోషల్ వేదికగా సంచలన పోస్ట్ చేసిన అమెరికా అధ్యక్షుడు

అమెరికా బయట చిత్రీకరించే సినిమాలపై భారీగా పన్ను

ఇతర దేశాలు అమెరికా సినీ పరిశ్రమను దొంగిలించాయని తీవ్ర ఆరోపణ

ప్రపంచ సినీ పరిశ్రమలో ప్రకంపనలు సృష్టిస్తున్న ట్రంప్ నిర్ణయం



2

## ఢిల్లీ బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

# ఢిల్లీ బిజెపి కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రధాని

ప్రత్యేకప్రతినిధి, జయజయహే

బీజేపీ ఢిల్లీ శ్రేణుల్లో సంబరాలు నెలకొన్నాయి. దీన్ దయాళ్ మార్గ్‌లో కొత్తగా నిర్మించిన ఢిల్లీ బీజేపీ కార్యాలయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం ప్రారంభించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ముఖ్యమంత్రి రేఖాగుప్తా, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్, పలువురు కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమలో పాల్గొన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యాలయానికి సమీపంలోనే ఈ కొత్త కార్యాలయం ఏర్పాటు కాగా, ప్రస్తుతం పండిట్ పంత్ మార్గ్ నుంచి పని చేస్తున్న ఢిల్లీ బేజీపీ కార్యాలయం ఇక నుంచి దీన్ దయాల్ ఉపాధ్యాయ్ మార్గ్ నుంచి పనిచేయనుంది. ఇప్పటి వరకూ అద్దె కుండటం, తాత్కాలిక కార్యాలయాల్లో పని చేసిన బీజేపీ కార్యాలయానికి ఇప్పుడు సొంత కార్యాలయం రావడం, అదికూడా నవరాత్రి రోజుల్లో ప్రారంభం కావడం పార్టీ శ్రేణుల్లో సంబరాలు నింపింది. బీజేపీ



కొత్త కార్యాలయాన్ని 825 చదరుపు విరీటర్ల ప్లాట్‌లో ఐదు అంతస్తులతో నిర్మించారు. వాహనాల పార్కింగ్ కోసం రెండు బేసమెంట్ లెవెల్స్ ఉన్నాయి. ఎకో-ఫ్రెండీ, అధునాతన సౌకర్యాలతో కార్యాలయాన్ని డిజైన్ చేశారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో కాన్ఫరెన్స్ రూమ్, రెసెప్షన్ ఏరియా, కాంటిన్, 300 సీట్ల సామర్థ్యం కలిగిన ఆడిటోరియం ఏర్పాటు చేసారు. రెండో అంతస్తులో పార్టీ సెల్స్, సిబ్బందికి వసతి కల్పించారు. మూడో ఫ్లోర్ పార్టీ ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, సెక్రటరీలకు కేటాయించారు. టాప్ ఫ్లోర్‌ను ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్)కు రిజర్వ్ చేశారు. ఢిల్లీ ఎంపీలు, రాష్ట్ర స్థాయి ఇన్‌చార్జి నేతలకు రూములు కేటాయించారు. రూ. 2.23 కోట్ల వ్యయంతో కొత్త కార్యాలయ నిర్మాణం జరిగింది.



# ఆలయాలు నిర్మిస్తే మీకేం ఇబ్బంది?

మొదటి పేజీ తరువాయి...

నారా లోకేష్‌కు అభినందనలు తెలిపారు. పెట్టుబడులకు మంచి అవకాశంగా అమరావతి ఉందని పేర్కొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ పనులు నడుస్తున్నాయని వివరించారు. కొత్తగా కొన్ని పోర్టుల నిర్మాణాలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తామంటూ.. పోలీసులు, కాంట్రాక్టర్లను బెదిరించడం మంచిది కాదని హెచ్చరించారు. జగన్ వైఖరి మారకపోతే వచ్చే ఎన్నికల్లో 11 సీట్లు కూడా రావని హితవు పలికారు. జగన్ వైఖరిని అన్నివర్గాల ప్రజలు ఖండించాలని పిలుపునిచ్చారు.

**షర్మిలపైనా..**

హిందువుల మనోభావాలకు విఘాతం కలిగించేలా పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి వ్యాఖ్యలు చేశారని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. టీటీడీ నిధులతో సుమారు 5 వేల దేవాలయాల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన చేశారని గుర్తు చేశారు. దేవాలయాల నిర్మాణాలు ఆర్ఎస్ఎస్ ఎజెండా అని షర్మిల వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. దేవాలయాలపై పరిజ్ఞానం లేకుండా, అవివేకంగా షర్మిల మాట్లాడారని విమర్శించారు. ఆమెకు దేవాలయాల వ్యవస్థపై ఎటువంటి అవగాహన, ఆలోచన లేదని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. వైఎస్ షర్మిల జీవితంలో ఎప్పుడైనా దేవాలయాలను సందర్శించారా? అని మాధవ్ ప్రశ్నించారు. మత ప్రచారాలు స్వయంగా భర్తతో కలిసి చేశారని ఆరోపించారు. మత మార్పిడి చేయాలని పెద్ద ప్రయత్నం చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీపై షర్మిల చేసిన వ్యాఖ్యలకు గానూ కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి గతంలో ఏడుకొండలు మూడు కొండలుగా మార్చాలని జీవో ఇచ్చారని గుర్తు చేశారు. టీటీడీ నిధులు ఎలాంటి దుర్వినియోగం అవ్వడం లేదని స్పష్టం చేశారు. నిధులను ఆలయాల నిర్మాణాలు, ధార్మిక సంస్థల నిర్మాణం, ధూపదీప నైవేద్యం కోసం ఉపయోగించుకుంటున్నారని మాధవ్ వెల్లడించారు.

# ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్

మొదటి పేజీ తరువాయి...

లంచాలు సేకరించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ మొత్తాన్ని రాజశేఖర్ రెడ్డి నుంచి పొంది, విజయసాయ్ రెడ్డి (ఏ-5), బాలాజి (ఏ-33)తో కలిసి మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికి చేరవేసేవారని సిట్ చెబుతోంది. లిక్కర్ పాలసీ రూపకల్పనలో పాల్గొని, ఆటోమేటెడ్ ఆర్డర్ ఫర్ సప్లై ( వ్యవస్థను మాన్యువల్ మోడ్‌కు మార్చడంలో కీలక పాత్ర పోషించారు. ఇది దుర్వినియోగానికి మార్గం సుగమం చేసి, లంచాలు చెల్లించిన కంపెనీలకు మాత్రమే ఆర్డర్లు ఇవ్వడానికి దారితీసిందని సిట్ తెలిపింది. సేకరించిన కమిషన్లను రియల్ ఎస్టేట్, సినిమాలు, ఇండస్ట్రీలు, విదేశాల్లో ప్రాపర్టీల కొనుగోళ్లకు ఇన్వెస్ట్ చేయడం. మొత్తం రూ. 250-300 కోట్లు వైసీపీ ఎన్నికల ఖర్చులకు క్యాష్‌గా రూట్ చేశారని సిట్ తెలిపింది. లంచాలు చెల్లించకపోతే ఆర్డర్లు ఇవ్వకుండా చేయడం వంటివి చేశారని గుర్తించిటన్లుగా సిట్ తెలిపింది. ఇప్పటికే లిక్కర్ స్కామ్‌లో నలుగురికి బెయిల్ వచ్చింది. కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, దిలీప్‌లకు బెయిల్ వచ్చింది. అయితే వారి బెయిల్స్ ను రద్దు చేయాలని సిట్ కోర్టును ఆశ్రయించింది. హైకోర్టులో ఈ అంశంపై విచారణ జరుగుతోంది. వారికి డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేశారని అది నిబంధనలుక విరుద్ధమని సిట్ అంటోంది. అదే సమయంలో మిథున్ రెడ్డిని ఇటీవల రెండు రోజుల పాటు సిట్ కస్టడీకి తీసుకుంది. చార్జిషీటు దాఖలు చేయడం.. ఇక కస్టడీకి తీసుకోవాల్సిన అవసరం లేకపోవడంతో మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు అయినట్లుగా తెలుస్తోంది.

# విశాఖలో పార్టనర్‌షిప్ సమ్మిట్

మొదటి పేజీ తరువాయి...

అభివర్ణించారు. ఏపీ ఈడీబీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ - దక్షిణ కొరియా బిజినెస్ ఫోరం పార్టనర్‌షిప్ సమ్మిట్ సందర్భంగా రాజధాని సియోల్‌లో సోమవారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా దక్షిణ కొరియా పెట్టుబడుదారులను ఉద్దేశించి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రసంగించారు. 1,053 కిలోమీటర్ల తీర ప్రాంతంతో.. నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశానికి తూర్పు తీర ముఖ ద్వారంగా ఉందని వివరించారు. ఏపీలో పోర్టులు ఇప్పటికే తూర్పు తీరంలో 30 శాతం కార్గోని నిర్వహిస్తున్నాయని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న నాలుగు కొత్త గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు.. రామాయపట్నం, మూలపేట, మచిలీపట్నం, కాకినాడ ద్వారా ఏడాదికి అదనంగా 353 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో సామర్థ్యాన్ని పెంచాయని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్రంలో కార్గో సామర్థ్యాన్ని సంవత్సరానికి 700 మిలియన్ మెట్రిక్ టన్నులకుపైగా విస్తరించనున్నామని ఈ సందర్భంగా ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

ఏవియేషన్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌లో 6 ఆపరేషన్ ఎయిర్ పోర్టులు ఉన్నాయని.. 3 అంతర్జాతీయ విమానాశ్రయాలు సహా ప్రస్తుతం 9 విమానాశ్రయాలు అభివృద్ధి దశలో ఉన్నాయని ఈ సందర్భంగా వారికి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం 2026 నాటికి గ్లోబల్ కనెక్టివిటీకి ప్రధాన కేంద్రంగా ఉంటుందని స్పష్టం చేశారు. దేశంలో విమానయాన ఇంధన డిమాండ్‌లో 20 శాతం ఉత్పత్తి చేయాలనే లక్ష్యంగా ఏరోస్పేస్ క్లస్టర్‌లలో తాము సైతం పెట్టుబడులు పెడుతున్నామని చెప్పారు. భారతదేశంలో 3 జాతీయ పారిశ్రామిక కారిడార్లు కలిగి ఉన్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని.. ఆ క్రమంలో పారిశ్రామిక అవసరాలకు 91 వేల ఎకరాల భూమిని అందించామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 1. 3 లక్షల ఎకరాల ల్యాండ్ బ్యాంకును ఏర్పాటు చేయగలిగామని.. ప్రతి నియోజకవర్గంలో ఒకటి చొప్పున 175 ఎమ్ఎస్ఎమ్ఈ పార్కులు స్థాపిస్తున్నామని తెలిపారు. మా మల్టీ - మోడల్ లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌లతో కలిపి, ఆయా ఉత్పత్తులు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లను వేగంగా, కచ్చితత్వంతో చేరుతాయని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ 20 గిగా వాట్ల స్థాపిత సామర్థ్యంతో నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు తమ ప్రభుత్వం హామీ ఇస్తుందని వారికి మంత్రి భరోసా కల్పించారు. అందులో 39 శాతం పునరుత్పాదక శక్తి ఉంటుందని వివరించారు. ఏడాదికి 300 రోజులు వేడి వాతావరణం కారణంగా రాష్ట్రంలో 2047 నాటికి 160 గిగా వాట్ల పునరుత్పాదక శక్తిని సాధించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీని స్థాపించడానికి, క్లీన్ ఎనర్జీ ఎగుమతుల్లో గ్లోబల్ లీడర్‌గా ఎదగడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. టెక్నాలజీలో సైతం ఏపీ ముందంజలో ఉందన్నారు. భారతదేశంలో అత్యంత శక్తివంతమైన కంప్యూటర్ ఐబీఎం 133- క్యూబిట్ క్వాంటం సిస్టం-2ను రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్నాట్లు ఈ సందర్భంగా దక్షిణ కొరియా పారిశ్రామికవేత్తలకు మంత్రి వివరించారు. ఆర్సెల్లార్ మిట్టల్, నిప్పన్ స్టీల్ వంటి గ్లోబల్ స్థాయి లీడర్లు ఇప్పటికే తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేసుకున్నారని సోదాహరణగా వారికి వివరించారు. బీపీసీఎల్ రూ. లక్ష కోట్ల విలువైన పెట్రో కెమికల్ అండ్ గూగుల్ అతి పెద్ద భారతీయ డేటా సెంటర్ విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జేఎస్‌డబ్ల్యూ, ఎల్‌జీ , డైకిన్, ఐబీఎం వంటి క్లయింట్ కంపెనీలు తమ మౌలిక సదుపాయాలు, దార్శనికతపై విశ్వాసాన్ని ఉంచాయన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ రాజధాని అమరావతి అని.. 44 వేల ఎకరాల స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయబోతున్నామని వివరించారు. 2050 నాటికి 35 బిలియన్ యూఎస్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, 1.5 మిలియన్ల కొత్త ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

ఈ ఏడాది నవంబర్‌లో విశాఖపట్నం వేదికగా జరిగే 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరవ్వాలంటూ దక్షిణ కొరియా ప్రభుత్వ ప్రతినిధులతోపాటు పారిశ్రామికవేత్తలకు ఏపీ ప్రతినిధుల బృందం ఆహ్వానించింది. రాజధాని అమరావతి అభివృద్ధిలో భాగంగా పలు నిర్మాణాలను ప్రభుత్వం నిర్మిస్తుంది. ఆ క్రమంలో ఏపీ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి.నారాయణ, రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితోపాటు సీనియర్ ఐఏఎస్ అధికారులు కన్నబాబు, ఎం.టీ. కృష్ణబాబు, ఈడీబీ అధికారుల బృందం దక్షిణ కొరియాలో పర్యటిస్తుంది. అందులో భాగంగా ప్రభుత్వం ప్రతినిధులు, వివిధ కంపెనీల సీఈవోలతో ఈ ప్రతినిధి బృందం వరుసగా సమావేశాలు నిర్వహిస్తుంది.

# మూడేళ్లలో రూ. 241 కోట్లు సంపాదించా

**- బీహార్ నేత ప్రశాంత్ కిశోర్ వెల్లడి**

**సీఎం సమ్రాట్ చౌదరీపై తీవ్ర ఆరోపణలు**

ప్రత్యేకప్రతినిధి, జయజయహే

బిహార్ 2025 ఎన్నికల సందర్భంగా జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్, బిహార్ డిప్యూటీ సీఎం సమ్రాట్ చౌదరీపై ఆరోపణలు చేస్తూ, తన వ్యక్తిగత ఆదాయ వివరాలను ప్రకటించాడు. గత మూడు సంవత్సరాల్లో తను 241 కోట్ల రూపాయలు సంపాదించానని, వాటిలో 30.95 కోట్లు జీఎస్టీ , 20 కోట్లు ఆదాయ పన్నుగా చెల్లించానని తెలిపారు. మొత్తం 98 కోట్లు తన పార్టీకి విరాళం ఇచ్చానన్నారు. ఒక సందర్భంలో రెండు గంటలకు 11 కోట్లు తీసుకున్నానని కూడా తెలిపారు. ప్రశాంత్ కిషోర్ ప్రధాన ఆరోపణలు బిహార్ డిప్యూటీ సీఎం సమ్రాట్ చౌదరీపై గురించి చేశారు. 1995లో తారాపూర్‌లో జరిగిన ఆరు కుశ్వాహా కుల వ్యక్తుల హత్యల కేసులో చౌదరీ పేరు నిందితుడిగా ఉందని కిషోర్ ఆరోపించాడు. కోర్టులో చౌదరీ తన వయస్సు 14 సంవత్సరాలు అని తప్పుడు డాక్యుమెంట్లతో ప్రూవ్ చేసి, బెయిల్ పొందాడని కిషోర్ విమర్శించాడు. అయితే, చౌదరీ 2020 ఎన్నికల అఫిడవిట్‌లో తన వయస్సు 51 సంవత్సరాలు అని చెప్పాడన్నారు. సమ్రాట్ చౌదరీని వెంటనే డిస్మిస్ చేసి, అరెస్ట్ చేయాలన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న వారిపై ఆరోపణలు చేస్తున్న సమయంలో ప్రశాంత్ కిషోర్ తన ఆదాయ వివరాలు వెల్లడించారు. "2021-2024 మధ్య



వివిధ రాజకీయ పార్టీలు , కంపెనీలకు కన్సల్టెన్సీ సలహాలు ఇచ్చి 241 కోట్లు సంపాదించాను. వాటిలో 30.95 కోట్లు జీఎస్టీ (18%), 20 కోట్లు ఆదాయ పన్నుగా చెల్లించాను. వ్యక్తిగతంగా 98 కోట్లు జన్ సురాజ్ పార్టీకి విరాళం ఇచ్చాను" అని చెప్పారు. "నేను దొంగతనం చేయను, సలహా ఇచ్చి డబ్బు తీసుకుంటాను. బిహార్ అభివృద్ధి కోసం పని చేస్తాను" అని కిషోర్ స్పష్టం చేశాడు. పార్టీని నడపడటానికి డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయని బీజేపీ నేతలు కూడా తిరిగి ఆరోపణలు చేస్తున్నారు. వారికి పీకే ఈ కౌంటర్ ఇచ్చారు. కిషోర్ చాలా మంది మంత్రులపై ఆరోపణలు చేస్తున్నారు. ఆరోగ్య మంత్రి మంగళ్ పాండే , బీజేపీ ఎంపీ సంజయ్ జైస్వాల్‌పై కూడా అవినీతి ఆరోపణలు చేశారు. పాండే భార్య ఖాతాలో 2.12 కోట్లు డిపాజిట్ అయిన విషయాన్ని ప్రశ్నించాడు. సమ్రాట్ చౌదరీ విద్యార్హతలపై కూడా ప్రశ్నలు వేశారు. 10వ తరగతి పాస్ కాకుండా డీ. లిట్ డిగ్రీ ఎలా పొందాడని ప్రశ్నిస్తున్నారు. ఈ ఆరోపణలు బీహార్ అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్డీఏపై ఒత్తిడి పెంచాయి.



# నిరసన సెగ

**హోం మంత్రి అనితను అడ్డుకున్న మత్స్యకారులు**

**బల్క్ డ్రగ్ పార్కు భూ సేకరణపై ఆందోళన**

ప్రత్యేకప్రతినిధి, జయజయహే

హోం మంత్రి అనితకు సొంత నియోజకవర్గంలో నిరసన సెగ తగిలింది. రాజయ్యపేట గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. దీనిపై ఆమె స్పందించారు. తనని రాజయ్యపేట గ్రామం రావాలని గ్రామస్తులు కోరారని హోం మంత్రి అనిత అన్నారు. అసెంబ్లీ సమావేశాలు అయిన వెంటనే వస్తానని చెప్పి, ఒకరోజు ముందుగానే రాజయ్యపేట వచ్చానని పేర్కొన్నారు. కానీ.. గ్రామస్తులు ధర్నాకు దిగడం ఆవేదన కలిగిస్తోందన్నారు. తాను వస్తున్నానని తెలిసి బయట నుంచి వ్యక్తులు కూడా వచ్చారన్నారు. వారు ప్రజలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. రాజయ్యపేట గ్రామం టీడీపీ కంచుకోట అని ధీమా వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలకు తాను ఎప్పుడు న్యాయమే చేస్తానని చెప్పుకొచ్చారు. సమస్యకు పరిష్కారం దిశగా ముందుకు వెళ్తామని చెప్పారు. గ్రామస్తులు అందరు దయచేసి మాట వినాలని ఆమె కోరారు. ఎవరూ ఆకలితో ఉండకూడదు.. అనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు.

# విదేశీ సినిమాలపై 100 శాతం సుంకం

ప్రత్యేకప్రతినిధి, జయజయహే:

అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ మరోసారి యావత్ ప్రపంచాన్ని షాక్ గురిచేసే నిర్ణయం తీసుకున్నాడు. ఇకపై అమెరికా వెలుపల నిర్మించే చిత్రాలపై 100 శాతం సుంకం విధిస్తామని తన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు.' అమెరికా బయట నిర్మించి అమెరికాలో విడుదల చేయాలనుకునే అన్ని సినిమాలపై 100 శాతం సుంకం విధించబోతున్నాం. ఇతర దేశాలు మా సినిమా వ్యాపారాన్ని దొంగిలించాయి. చిన్న పిల్లాడి చేతిలోంచి మిఠాయిని దొంగిలించినట్లు మా వద్ద నుంచి సినిమా వ్యాపారాన్ని లాక్కున్నాయి. అని రాసుకొచ్చారు.

కాలిఫోర్నియాకు ఉన్న బలహీన, అసమర్థత గవర్నర్ వల్ల ఈ పరిస్థితి వచ్చిందని ట్రంప్ ఆరోపించాడు. అందువల్ల, ఈ దీర్ఘకాలంగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించడానికి, నేను యునైటెడ్ స్టేట్స్ వెలుపల నిర్మించబడే అన్ని సినిమాలపై 100% సుంకం విధిస్తున్నాను అని.. ఈ చర్యతో అమెరికా సినిమా పరిశ్రమను నేను అగ్రస్థానంలో నిలుపుతానని ఆయన పోస్ట్‌లో పేర్కొన్నారు.

ఒకప్పుడు అమెరికన్ సినిమాలకు మారుపేరుగా ఉన్న హాలీవుడ్ ఇప్పుడు ఇబ్బందుల్లో పడిందని, స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లు ప్రేక్షకులను సినిమా థియేటర్లకు వెళ్లడానికి ఇష్టపడటం తగ్గించాయని తెలిపారు. బాక్సాఫీస్ అమ్మకాలలో గణనీయమైన తగ్గుదల కనిపించింది చెప్పుకొచ్చాడు. అయితే ఈ కొత్త సుంకాలు ఎప్పటి నుంచి అమల్లోకి వస్తాయి. వాటని ఎలా విధిస్తారు అనేది దానిపై ఇంకా స్పష్టత రాలేదు.

అయితే ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయంతో భారతీయ సినిమాలపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశం ఉందని సినీరంగ నిపుణులు భావిస్తున్నారు. ఎందుకంటే అమెరికాలో తెలుగు సినిమాలకు పెద్ద మార్కెట్ ఉంది. ఇప్పుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో అమెరికాలో తెలుగు సినిమాల విడుదలపై ప్రభావం చూపుతుంది.

# నీ బహుమతి నాకెంతో ప్రత్యేకం

**- ఆ క్యాప్ నాకు గిఫ్ట్ ఇవ్వాలనుకోవడం సంతోషకరం**

**- ఇక్కడకు రాగానే నీ చేతుల మీదుగానే తీసుకుంటా**

**- క్రికెటర్ తిలక్ వర్మపై మంత్రి లోకేష్ పోస్టు**

ప్రత్యేకప్రతినిధి, జయజయహే

మంత్రి నారా లోకేష్‌కు ఆసియా కప్ ఫైనల్ హీరో, భారత క్రికెటర్ తిలక్ వర్మ ప్రత్యేక బహుమతి ఇవ్వనున్నారు. పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో తాను ఉపయోగించిన క్యాప్‌ను మంత్రి లోకేష్‌కు ప్రేమతో ఇస్తున్నట్లు తిలక్‌వర్మ పేర్కొన్నారు. ఈ మేరకు తిలక్ వర్మ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. తిలక్ వర్మ బహుమతికి మంత్రి లోకేష్ ముగ్ధుడయ్యారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం 'ఎక్స్'లో లోకేష్ పోస్టు చేశారు. తమ్ముడు తిలక్ వర్మ బహుమతి నాకెంతో ప్రత్యేకమైందని స్వదేశానికి వచ్చాక అతడి చేతుల మీదుగానే క్యాప్ తీసుకుంటానని పేర్కొన్నారు. క్యాప్‌పై తిలక్ వర్మ సంతకం చేస్తున్న వీడియోను మంత్రి లోకేష్ షేర్ చేశారు. ఆసియా కప్ ఫైనల్‌లో తిలక్ వర్మ 69 పరుగులతో నాటౌట్‌గా నిలిచి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఆటలో తిలక్ వర్మదే కీలక పాత్ర: ఇక భారత్ ఛాంపియన్స్‌గా నిలవడంలో తెలుగు కుర్రాడు తిలక్ వర్మ కీలక పాత్ర పోషించాడు. లక్ష్య ఛేదనలో మూడ వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిన జట్టును తిలక్ తన వీరోచిత ఇన్నింగ్స్ తో విరుచుకుపడ్డాడు. తిలక్ ఆట తీరుతో మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. ఆసియా కప్ ఫైనల్ లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ ను చిత్తు చేసి టైటిల్ ను సొంతం చేసుకుంది భారత్. తిలక్ వర్మ (69లి: 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) కీలక సమయంలో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. శివమ్ దూబె (33: 22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించడంతో పాకిస్థాన్‌పై భారత్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 147 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్?కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. అష్రాఫ్ వేసిన 1.1వ బంతికి ఓపెనర్ అభిషేక్ శర్మ (5) భారీ షాట్‌కు ప్రయత్నించి ఔట్ అయ్యాడు. ఆ తర్వాత వరుస ఓవర్లలోనే కెప్టెన్ సూర్యకుమార్ (1), శుభ్‌మన్ గిల్ (12) పెవిలియన్ చేరడంతో టీమ్ ఇండియా కష్టాల్లో చిక్కుకుంది. అనంతరం వచ్చిన సంజూ శాంసన్ తో (24) కలిసి తిలక్ వర్మ ఇన్నింగ్స్ చక్కబెట్టాడు. ఆ తర్వాత శాంసన్ ఔట్ అయినా శివమ్ దూబేతో కలిసి విజయానికి చేరువ చేశారు. దాయాదిపై గెలిచి ఆసియా కప్ అందుకోవడంతో దేశవ్యాప్తంగా అభిమానులు సంబరాలు చేసుకున్నారు.

# బల ప్రదర్శన వల్లే తొక్కిసలాట

### ఉద్దేశ్యపూర్వకంగా శక్తి చూపాలనుకున్నారు

### 10 వేల మంది వస్తారని అనుమతి తీసుకున్నారు

### కావాలనే టీవీకే అధినేత విజయ్ సభకు ఆలస్యం

### ఎఫ్ఐఆర్‌లో సంచలన అంశాలు పేర్కొన్న పోలీసులు

**ప్రత్యేకప్రతినిధి, జయజయహే**



ప్రముఖ తమిళ నటుడు, టీవీకే అధినేత విజయ్‌పై పోలీసుల ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అందులో 'విజయ్ ఉద్దేశపూర్వకంగా తన రాజకీయ శక్తిని ప్రదర్శించారని, అందుకే కరూర్‌లో తొక్కిసలాట జరిగిందని' పేర్కొన్నారు. "విజయ్ ఉదయం 9 గంటలకు ప్రారంభించాల్సిన ర్యాలీని 11 గంటలకు ప్రారంభించారు. వాస్తవానికి ఆయన కరూర్ ఏరియాకు సాయంత్రం 5 గంటలకు రావాల్సి ఉంది. కానీ రాత్రి 7 గంటలకు వచ్చారు. ఈ విధంగా ఆయన నాలుగు గంటలు ఆలస్యంగా వచ్చారు. తన రాజకీయ బలాన్ని చాటుకోవడానికి విజయ్ ఉద్దేశపూర్వకంగానే ఇలా చేశారు. మరోవైపు టీవీకే కేవలం 10వేల మంది తమ సభకు వస్తారని పేర్కొంది. ఆ మేరకే పోలీసుల అనుమతి తీసుకుంది. కానీ ఆయన సభకు ఆలస్యంగా వచ్చి, ప్రజల్లో అనవసరమైన అంచనాలు పెంచారు. దీనితో అక్కడ పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడారు. ఇదే తొక్కిసలాటకు కారణం అయ్యింది" అని తమిళనాడు పోలీసులు తమ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. "విజయ్ ప్రయాణిస్తున్న బస్సు షెడ్యూల్ లోని అనేక స్టాప్‌ల వద్ద ఆగింది. నిజానికి ఇలా రోడ్‌షో చేయడానికి అనుమతి తీసుకోలేదు. నటుడు, పుదుచ్చేరి మాజీ ఎమ్మెల్యే ఎన్ బస్సీ ఆనంద్ సహా టీవీకే నాయకులు- జన సమూహానికి అందించాల్సిన ఆహారం, నీరు, సౌకర్యాల కొరత గురించి చేసిన హెచ్చరికలను పట్టించుకోలేదు. విజయ్ వెళ్తున్న బస్సు ఒక ప్రణాళిక లేకుండా ఎక్కడబడితే అక్కడ ఆగడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. మరోవైపు జనాలను నియంత్రించడానికి, తొక్కిసలాట లాంటి విపత్తులను నివారించడానికి పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్‌లను టీవీకే కార్యకర్తలు తొలగించారు. మరోవైపు విజయ్‌ను చూడడానికి చాలా మంది టిన్ పైకప్పుపైకి ఎక్కారు. అది కుప్పకూలడంతో చాలా మంది టీవీకే పార్టీకి సంబంధించిన వారు మరణించారు" అని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. మరోవైపు టీవీకే అధినేత విజయ్ ప్రచార ర్యాలీలో జరిగిన తొక్కిసలాట ఘటనకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడమే కారణమని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో తమిళనాడు విద్యుత్తు బోర్డు (టీఎన్ఈబీ) స్పందించింది. విజయ్ ర్యాలీ సందర్భంగా తాత్కాలికంగా విద్యుత్తు సరఫరా ఆపేయాలని టీవీకేనే తమకు వినతిపత్రం ఇచ్చిందని విద్యుత్తు బోర్డు చీఫ్ ఇంజినీర్ రాజ్యలక్ష్మి చెప్పారు. అయితే అందుకు తాము అంగీకరించలేదని వెల్లడించారు. సెప్టెంబర్ 27 రాత్రి వేలుసామిపురం వద్ద భారీ జనసమూహం ఉంటుందని అంచనా వేస్తూ, టీవీకే నుంచి తమకు లేఖ అందిందని రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. అందులో ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని విజయ్ మాట్లాడుతున్న సమయంలో కొంతసేపు విద్యుత్తు సరఫరాను నిలిపివేయాలని కోరారని తెలిపారు. కానీ ఆ అభ్యర్థనను తాము తిరస్కరించినట్లు రాజ్యలక్ష్మి స్పష్టం చేశారు. మరోవైపు తొక్కిసలాట జరిగిన వేదిక వద్ద కరెంటు కోత లేదని ఇప్పటికే తమిళనాడు ప్రభుత్వం వివరణ ఇచ్చింది. టీవీకే ఏర్పాటు చేసిన జనరేటర్లలో సమస్య కారణంగా కొన్ని లైట్లు మసకబారాయని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.



### భగత్‌సింగ్ జయంతి వేడుకల్లో


## దేశభక్తి గీత ఆవిష్కరణ

### -ఈవీఆర్ శాస్త్రి స్వరకల్పన

### - ప్రముఖ వ్యాపారావేత్త ఆనంద్ సింగ్ ఆవిష్కరణ

**విశాఖపట్నం, జయజయహే**

భారత మాత వీర పుత్రుడు, అజేయ వీరుడైన భగత్‌సింగ్ జయంతి సందర్భంగా అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఆదివారం అద్భుత సాంస్కృతిక వేదిక సాక్ష్యమిచ్చింది. దేశభక్తి రసపూరితంగా సాగే ఈ వేడుకలో ఈవీఆర్ శాస్త్రి స్వరకల్పనలో రూపుదిద్దుకున్న గీతాన్ని ప్రముఖ వ్యాపారావేత్త ఆనంద్ సింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆనంద్ సింగ్ మాట్లాడుతూ "భగత్‌సింగ్ వీరోచిత జీవితం ప్రతి భారతీయునికి ప్రేరణ. ఈవీఆర్ శాస్త్రి సాహిత్య పటిమతో, స్వర మాధుర్యంతో సృష్టించిన ఈ గీతం భగత్‌సింగ్ త్యాగస్ఫూర్తిని ప్రతిబింబిస్తోంది. వెంకటరమణాధ శాస్త్రి అద్భుతంగా రాసి, పాడిన ఈ పాటను తెలుగు తరువాత హిందీ, పంజాబీ భాషల్లో విడుదల చేస్తాం" అని తెలిపారు. బీజేపీ సీనియర్ నాయకుడు జంగల్ రెడ్డి మాట్లాడుతూ "దేశభక్తి అన్న భావం శాస్త్రి రక్తంలో పుడమి నుంచే నింపబడింది. ఆయన రాసిన ఈ గీతం ప్రతి ఒక్కరిని ఉ ద్రూతలూగించేలా ఉంది. యువతలో జాతీయ స్ఫూర్తి నింపగల శక్తి ఈ గీతంలో ఉంది" అని కొనియాడారు. మాత స్టూడియో అధినేత పల్లి నాగభూషణరావు మాట్లాడుతూ "ఇలాంటి గొప్ప కవులను, ప్రజా గాయకులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి గౌరవించాలి. వీరి కృషి దేశానికి ఆత్మవిశ్వాసం, గర్వభావం నింపుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ పాడిన పాటలు ఆద్యంతం హాజరైన వారిని మంత్రముగ్ధులను చేశాయి. ఆయన స్ఫూర్తిదాయక గానం భగత్‌సింగ్ త్యాగాన్ని మరొకసారి స్మరింపజేసింది. కార్యక్రమంలో లవకుశ సినిమా ఫేమ్ కుసుడు పాత్రధారి సుబ్రహ్మణ్యం, ప్రముఖ సినీ నటి రాజ్యలక్ష్మి, నటుడు నాగార్జున డూప్ శ్రీనివాస్, నటుడు విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ సీఎం రమేష్‌కు స్వాగతం పలికిన చొక్కాకుల

**విశాఖపట్నం, జయజయహే**

అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సి ఎం రమేష్ ను విశాఖపట్నం విమానాశ్రయం లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చొక్కాకుల వెంకటరావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చెం ఇచ్చి సాదర స్వాగతం పలికారు.



## ఆలోచింపజేసిన "కృష్ణగాడి కురుక్షేత్రం"

### - సిక్కోలు నటీనటులు, నటించలేదు, జీవించారు

### - సామాజిక సేవకులు లయన్ ఉర్లం.శివతేజ పట్నాయక్

**శ్రీకాకుళం, జయజయహే**

సిక్కోలు నటీనటులు, నటించలేదు, జీవించారని, సామాజిక, సంఘ సేవకులు లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఉపాధ్యక్షులు లయన్ ఉర్లం. శివతేజ పట్నాయక్ అన్నారు. స్థానిక అరసవల్లి కూడలి వద్దగల ఎన్బి స్టూడియోలో కృష్ణగాడి కురుక్షేత్రం లఘు చిత్రం పోస్టర్ ను, చిత్ర బృందంతో విడుదలచేస్తూ, కృష్ణగాడి కురుక్షేత్రం అందరినీ ఆలోచింపజేస్తుందని, కుటుంబంతో చూడదగ్గ చిత్రమని, చిత్ర విశేషాలను సోమవారం పంచుకున్నారు. ఏ.దిలీప్ కుమార్ దర్శకత్వం వహించిన కృష్ణగాడి కురుక్షేత్రం ఒక ఇండిపెండెంట్ ఫిల్మ్ అని, దిలీప్ షార్ట్ ఫిలిమ్స్ అనే యూట్యూబ్ ఛానల్ లో ఈ రోజు విడుదల చేశామని దిలీప్ కుమార్ తెలిపారు. ఇందులో ప్రధాన పాత్రదారులుగా సాయి సుధాకర్, ప్రేమ్ సుప్రీం, రమేష్ నారాయణ్, శివజ్యోతి, సత్యవతి, రమణ మనిగమ్, గురు నాయుడు, సాయి, భరత్ నటించటం జరిగిందన్నారు. ఈ రోజు చిత్ర బృందమంతా కలసి వీక్షించామని, చిన్న చిత్రాలకు బిన్నంగా ఈ చిత్రం ఉంటుందని, పెద్దా చిత్రాల తరహా నిర్మించారని, రానున్న రోజులలో దిలీప్ కుమార్ సమాజానికి సందేశాత్మక చిత్రాలను కూడా అందిస్తారని చిత్ర ప్రధాన పాత్రధారి సాయి సుధాకర్ అన్నారు. చిత్రాన్ని దిగువ లింక్ పై క్లిక్ చేసి వీక్షించవచ్చన్నారు. https://youtu.be/TlqGT6Uj7vk?siRHZyLVh0CwODelUTe చిత్ర విడుదల కార్యక్రమంలో కృష్ణగాడి కురుక్షేత్రం చిత్ర బృందంతోపాటు, శ్రీకాకుళంలో ఉన్న ఫిల్మ్ మేకర్స్ నల్లి విశ్వ చైతన్య, మ్యూజిక్ మామ సురేష్, తేజ్ మహేంద్ర, వాల్ పోస్టర్ వాసు, తారక్,శ్యామ్, రాజు, శ్రీకాకుళం నటీనటులు పాల్గొన్నారు.



### పర్యావరణ పరిరక్షణ

## మనందరి బాధ్యత

### మొక్కలు నాటిన ఉద్ధానం హెల్పింగ్ సొసైటీ

**పలాస, జయజయహే**

మనఊరు, మన బాధ్యతలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, శ్రీకాకుళం మున్సిపల్ కమీషనర్, జిల్లా ఎన్విరాన్మెంట్ చైర్మన్ ఇచ్చిన పిలుపుమేరకు, పలాసాకు చెందిన ఉద్ధానం హెల్పింగ్ సొసైటీ మొక్కలను నాటి స్ఫూర్తిదాయకంగా నిలిచారని సామాజిక ససేవకులు, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఉర్లం. శివతేజ పట్నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఉద్ధానం హెల్పింగ్ సొసైటీ సభ్యులు గ్రామస్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కొన్ని నెలలకు మానవులకు స్వేచ్ఛమైన, స్వచ్ఛమైన ఆక్సిజన్ దొరకడం కరువు అవుతుందని, అందుకు ప్రతి ఒక్క వ్యక్తి మీ గ్రామంలో రహదారులకు ఇరువైపులా రెండు మొక్కలు నాటాలని, మన ప్రాంతం కోసం మనం ముందుకు రాకపోతే, ఎవరు ముందుకు వస్తారని, ఉద్ధానం హెల్పింగ్ సొసైటీ పిలుపునిచ్చింది. మన నుండి పది మందికి మంచి జరిగితే ఇంకేం కావాలని, గొల్లజగన్నాథపురం గ్రామంలో సిమెంట్ రహదారులకు ఇరువైపులా 20 మొక్కలను ఉద్ధానం హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు బత్తిని.తిరుపతి, రాహుల్, ధనుంజయ, దినేష్, వినయ్, నాని, కామయ్య, దిలీప్, విశ్వనాథం, ఉమామహేష్, తిరుపతి గ్రామ యువత, పెద్దలు, పిల్లలు పాల్గొన్నారు.

## గ్రామాలలో సికిల్ సెల్ అనీమియా వ్యాధిపై అవగాహన సదస్సు

### శ్రీదేవి

### డాక్టర్ బిరుదు రవిబాబు.

**అరకులోయ, జయజయహే :**





ఐ సి యం ర్ కేంద్రియ గిరిజన విశ్వావిద్యాలయం సెంట్రల్ ట్రిబుల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సంయుక్తంగా డిఆర్ పరికిపండ్ల శ్రీదేవి ఆధ్వర్యంలో నడుస్తున్న సికిల్ సెల్ అనీమియా ప్రాజెక్టులో భాగంగా సోమవారం అరకువేలి మండలం మాడగడ ఆరోగ్య కేంద్రం పరిధిలోని వర్రా, కోడిపుంజు వలస, సిరిగామ్, తంగిడి వలస గ్రామాలలో సికిల్ సెల్ అనీమియా వ్యాధి మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సికిల్ సెల్ అనీమియా ప్రాజెక్టు సైంటిస్ట్ డాక్టర్ బిరుదు రవిబాబు మాట్లాడుతూ, సికిల్ సెల్ వ్యాధి అంటే ఏమిటి? అది ఎలా సంక్రమిస్తుంది? వ్యాధి లక్షణాలు ఏమిటీ? ఎలా వ్యాధి నిర్ధారణ చేసుకోవాలి? వ్యాది ఉంటే డాక్టర్స్ ఇచ్చిన మెడిసిన్ ఎలా వేసుకోవాలి? ఆరోగ్యంగా ఉండటానికి తగు జాగ్రత్తలు ఏమి తీసుకోవాలి అనే విషయాల గురించి ప్రజలకు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం భారత దేశంలో ఉన్న గిరిజన ప్రాంతాల్లో ఉన్న ఈ అరుదైనా సికిల్ సెల్ వ్యాదిని రూపు మాపడానికి సికిల్ సెల్ ఎలిమినేషన్ మిషన్ ని చెపట్టింది. ఈ మిషన్ లో భాగంగా ఈ అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం లో ప్రాజెక్ట్ సహాయ పరిశోదకులు ఇంటి అనీల్, మట్టం చిన్న తల్లి వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

### నేడు పోలమాంబ ఆలయంలో

## పంచా అమృతాభిషేకం

### భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈవో శ్రీనివాసరావు విజ్ఞప్తి

**మక్కువ, జయజయహే**



దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో తొమ్మిది వ రోజు నేడు అనగా మంగళవారం నాడు చదురు గుడిలో వేంచేసి ఉన్న శ్రీ పోలమాంబ అమ్మవారికి పంచా అమృతాభిషేకం నిర్వహించబడని ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు శ్రీ పోలమాంబ అమ్మవారి ధృవమూర్తి కి ఉదయం తొమ్మిది గంటలకు పసుపు, కుంకుమ, సుగంధ ద్రవ్యాలు, పాలు, పెరుగు, నెయ్యి, తేనె, చక్కెర, వివిధ రకాల ఫలజాతులు, ఫల రసాలతో, పంచామృతాభిషేకములు నిర్వహించినట్టు ఆయన తెలిపారు. అంగరంగ వైభవంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ పోలమాంబ అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందాలని ఈ సందర్భంగా వారు కోరుతున్నారు.

# శిలాఫలకాలపై కూడా ప్రతాపమా?

### -మాజీ ఎంపీ భరత్

**రాజమహేంద్రవరం, జయజయహే**





స్థానిక 40వార్డులో తన హయాంలో వాటర్ ట్యాంకు నిర్మాణం చేయించినచోట వేసిన శిలాఫలకాన్ని పగుల గొట్టడం దిగజారుడు తనానికి నిదర్శనమని మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..... కూటమి నాయకులు శిలాఫలకాలపై ప్రతాపం చూపిస్తున్నారని ఆయన విస్మయం వ్యక్తంచేసారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నగరంలో చేసిన పనులు ఏమీ లేనప్పటికీ వైసిపి హయాంలో వేసిన శిలాఫలకాలు ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. గతంలో మోరంపూడి ఫ్లైఓవర్ దగ్గర శిలాఫలకాన్ని ఈవిధంగానే ధ్వంసం చేసి ఆ తర్వాత ప్రజల్లోంచి వ్యతిరేకత రావడంతో పునరుద్ధరించారని గుర్తుచేశారు. అయినప్పటికీ శిలాఫలకాలు కూలగొట్టడం ఆపలేదని ఆయన పేర్కొన్నారు. తిలక్ రోడ్డు సిసి డ్రైన్ శంకుస్థాపన శిలాఫలకం కూడా ధ్వంసం చేసారని ఆయన పేర్కొన్నారు. తాజాగా 40వార్డు వాటర్ ట్యాంకు నిర్మాణం చేసిన దగ్గర ఉన్న శిలాఫలకాన్ని పడగొట్టేశారని భరత్ విమర్శించారు. ఇది చాలా దిగజారుడుతనమని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం మంచి అంటే ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. శిలాఫలకాలు కూలగొట్టగలరేమో గానీ, చేసిన అభివృద్ధికి సంబంధించిన వాస్తవాలను ప్రజల మనోఫలకాల నుంచి తొలగించలేరని భరత్ వ్యాఖ్యానించారు. శిలాఫలకం తొలగించడానికి చెబుతూన్న కారణాలు సహేతుకంగా లేవని ఆయన పేర్కొన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. భవిష్యత్తులో ఇలా జరగకుండా చూడాలని ఆయన కోరారు.

# ఆపరేషన్ ఆసియా కప్ అదరహో!




ఆపరేషన్ సిందూర్ అంత ఆనందం..ఆసియాకప్‌లో భారత్ విజయఢంకా మోగించడంతో దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మరోమారు ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. ప్రధాన పట్టణాలు మొదలుకుని ప ల్లెల వరకు ప్రజలంతా ముఖ్యంగా క్రికెట్ అభిమానులు టీవీలకు అతుక్కుపోయి కూర్చున్నారు. చాలాకాలం తరవాత పాక్‌తో క్రికెట్ ఆడడంతో ప్రజల్లో ఎక్కడ లేని ఉత్సాహం నెలకొంది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ పాక్‌పై దాడులు జరుగుతుంటే సైతం ప్రజలు టీవీలకు అతుక్కుపోయారు. ఎప్పటికప్పుడు విశేషాలు తెలుసుకున్నారు. మన సైనికలు పోరాటాన్ని గురించి తెలుసుకున్నారు. విమానదాడులు జరుగుతుంటే ఆనందించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉ గ్రస్థావరాలపై దాడులను ఆనందించారు. ఇప్పుడు మళ్లీ క్రికెట్‌లో పాక్ ప్రత్యర్థి కావడంతో అంతే ఆనందంతో మునిగిపోయారు. బ్యాటింగ్, బౌలింగ్ అంతటా మానవాళ్లు ఆధిపత్యం ప్రదర్శించడాన్ని ఎంజయ్ చేశారు. పాకిస్థాన్‌పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేతగా నిలిచింది. ఉత్కంఠగా సాగిన్న ÷నైల్ పోరులో దాయాది జట్టుపై టీమ్‌ఇండియా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బౌలర్లు విజృంభించడంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు తమదైన శైలిలో విజృంభించి పాక్‌కు చెమటలు పట్టించారు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా ఆసియాకప్ 2025 విజేతగా నిలిచింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆత్మవిశ్వాసమే బ్రహ్మాస్త్రంగా చేసుకొన్న భారత క్రికెటర్లు కఠిన పరిస్థితుల్లోను పాక్‌ను సులభంగా ఓడించారు. మ్యాచ్ ప్రారంభంలో ప్రత్యర్థి ఓపెనర్ల దూకుడును మన బౌలర్లు చూసినప్పటికీ.. ఎటువంటి ఆందోళన లేకుండా ఏకాగ్రతతో వారిని కుప్పకూల్చారు. బ్యాటింగ్ సమయంలో క్రికెటర్లు మన టాప్ బ్యాటర్లు త్వరగా ఔటవడాన్ని చూశారు. అయినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా తమ ఉక్కు సంకల్పంతో ప్రశాంతంగా, ఓపిగ్గా లక్ష్య ఛేదన పూర్తి చేశారు. పాకిస్థాన్‌ను ఫైనల్‌లో చిత్తు చేసిన టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంతో దేశం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. టాస్ గెలిచిన భారత జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసింది. ఇలా ఓవరాల్‌గా తొమ్మిదోసారి ఆసియాకప్‌ను టీమ్‌ఇండియా కైవసం చేసుకుంది. ఏడుసార్లు వన్డే ఫార్మాట్లో, రెండుసార్లు టీ20 ఫార్మాట్లో ఈ టోర్నీలో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులు, మాజీలు టీమ్‌ఇండియాకు సోషల్ మీడియా వేదికగా తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో రాత్రి అంతటా బాణాసంచా కాల్చి ఎంజాయ్ చేశారు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ 'ఎక్స్' వేదికగా భారతజట్టును అభినందించాడు. 'వెల్ డన్ ఇండియా. ఒత్తిడిలో భారత జట్టు మొదట బంతితో తర్వాత బ్యాట్‌తో రాణించింది. భారత యువ క్రికెటర్లు అద్భుతం' అని అన్నాడు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్.. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించి మూడు పోస్టులు పెట్టాడు. 'వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లు మ్యాచ్ విన్నర్లు. వీరు మిడిల్ ఓవర్లలో చక్కగా బౌలింగ్ చేశారు' 'పాకిస్థాన్ తన ఎనిమిది వికెట్లను భారత స్పిన్నర్లకు సమర్పించుకుంది' 'తిలక్ వర్మలో చాలా నైపుణ్యముంది. అతడి టెక్నిక్ బాగుంది. అతడు క్రీజులో చివరివరకు ఉండి.. ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమ్ ఇండియా నెగ్గేలా చేశాడు. అతడు చాలా మెరుగయ్యాడు. నిలకడగా కూడా రాణించాడు. ఆసియా కప్ 2025ను టీమ్‌ఇండియా కైవసం చేసుకోవడంపై బీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా స్పందించారు. 'ఆసియాలో ఓటమి ఎరుగని విజేత. పాకిస్థాన్‌పై 3-0తో గెలిచిన టీమ్‌ఇండియాకు అభినందనలు వెల్లువెత్తాయి. తిలక్‌వర్మ, కుల్‌దీప్ ఒత్తిడిలోనూ అద్భుతంగా రాణించారు.భారత జట్టు విజయంపై ఐసీసీ ఛైర్మన్ జైషా ఎక్స్‌లో తన స్పందనను తెలిపారు. 'ఆసియా కప్ 2025ను గెలుచుకున్న టీమ్‌ఇండియాకు అభినందనలు. ఇండియన్ క్రికెట్‌లో ఇది గర్వించదగ్గ క్షణం. భారతజట్టు ప్రదర్శన అత్యద్భుతం. ఈ టోర్నీలో టీమ్‌ఇండియా నిలకడగా రాణించింది. ఆటగాళ్లు, సహాయ సిబ్బందికి అభినందనలు వెల్లువెత్తాయి. టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా , కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హర్షం వ్యక్తంచేశారు. పాక్‌పై భారత్ విజయం సాధించిన తీరుని ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. ఈక్రమంలో ఆసియా కప్‌పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విజయాల సంబరాల్లో మునిగి అందరూ క్రికెటర్లను ప్రశంసిస్తున్నారే తప్ప.. ఎవరూ తెర వెనక కృషిని పట్టించుకోవట్లేదని విచారం వ్యక్తంచేశారు. తరచూ జట్టు కోసం నిందలు పడే కోచ్ గంభీర్, టీమ్‌ను ఎంపిక చేసిన సెలక్టర్ల ను అభినందించాలన్నారు. జట్టు తప్పు చేస్తే ఎప్పుడూ వారే నిందలు పడతారని.. అదే టీం విజయం సాధించినప్పుడు మాత్రం ఎవరూ వారిని పట్టించుకోరని పేర్కొన్నారు. ఈసారి అన్నీ పక్కాగా చేసినందుకు కోచ్‌ను, సెలక్టర్లను అభినందిద్దాం అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.



# సరస్వతీ దేవిగా కనకదుర్గమ్మ

## ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు

ఇంద్రకీలాద్రిపై 2025 దసరా ఉత్సవాలు వైభవంగా కొనసాగుతు న్నాయి. 'మూలా నక్షత్రం' కావడంతో సోమవారం సరస్వతీ దేవి అలంకారంలో దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. అమ్మవారి దర్శనానికి అర్ధ రాత్రి నుంచే భక్తులను అనుమతించారు. దీంతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. అమ్మవారి దర్శనానికి 8 గంటల సమయం పడుతోంది. వినాయక గుడి నుంచి సుమారు 3 కిమీ మేర భక్తులు బారులు తీరారు. ఉదయం 9:30 గంటలకు లక్ష మంది భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకున్నారని బెజవాడ ఆలయ అధికారులు తెలిపారు. ఈరోజు 3 లక్షల పైచిలుకు భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. మూల నక్షత్రం సందర్భగా వీఐపీ, వీవీఐపీ దర్శనాలను రద్దు చేశారు. అన్ని క్యూ లైన్‌లలో ఉచిత దర్శనం ఏర్పాట్లు చేశారు. తిరుపతి తరహాలో భక్తులకు హోల్డింగ్ పాయింట్స్, పదికి పైగా కంపట్మెంట్స్ ఏర్పాటు చేశారు. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు వాటర్ బొట్టిల్స్, బిస్కెట్ పాకెట్స్, పాలు, మజ్జిగ పాకెట్స్ పంపిణి చేస్తున్నారు. సరస్వతిదేవి అలంకారంలో దర్శనమిస్తున్న జగన్మాత దుర్గమ్మను కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్, శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, హోంమంత్రి వంగలపూడి అనిత, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, తుని ఎమ్మెల్యే యనమల దివ్య, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) దర్శించుకున్నారు. మధ్యాహ్నం 3:30 గంటల నుంచి 4:30 నిముషాలకు సీఎం చంద్రబాబు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.

# నవరాత్రి తొమ్మిదవ రోజు-సిద్ధిధాత్రి దేవి



(సి.హెచ్.ప్రతాప్)

నవరాత్రి ఆరాధనలో తొమ్మిదవ రోజు సిద్ధిధాత్రి దేవికి అంకితం చేయబడింది. ఈ రూపం నవదుర్గలలో చివరిది మరియు అత్యంత శక్తివంతమైనది. 'సిద్ధి' అంటే ఆధ్యాత్మిక, అద్భుత శక్తులు లేదా జ్ఞానంబీ 'ధాత్రి' అంటే ప్రసాదించేది లేదా ఇచ్చేది. సిద్ధిధాత్రి దేవి సమస్త సిద్ధులు, జ్ఞానము, మరియు మోక్షాన్ని ప్రసాదించే పరాశక్తి యొక్క అంతిమ రూపం. కాబట్టి ఈ రోజు పరిపూర్ణత, జ్ఞానోదయం, మరియు ఆశయాల సిద్ధి కోసం అంకితమైనది.

పురాణాల ప్రకారం, సృష్టి ఆరంభంలో ఈమె అనాదిశక్తిగా, అంధకారాన్ని తొలగించి, శివుడికి అణిమ, మహిమ వంటి అష్టసిద్ధులను ప్రసాదించింది. ఈ సిద్ధులనే శివుడు ధరించడం వల్ల ఆయనకు అర్ధనారీశ్వరుడు అనే పేరు వచ్చింది. సిద్ధిధాత్రి దేవి ఆరాధన ద్వారా భక్తులు దేవి శక్తి యొక్క సంపూర్ణ ఆశీర్వాదాలను పొందుతారు. ఈమెను పూజించిన భక్తులు జీవితంలో ఏ కోరికలు కోరుకున్నా, వాటిని నెరవేరుస్తుంది అని ప్రగాఢ నమ్మకం. ఈమె ఆరాధన ద్వారా భక్తులకు ఒక ముఖ్యమైన స్ఫూర్తి లభిస్తుంది %-% పరిపూర్ణ జ్ఞానం మరియు ఆత్మవిశ్వాసం ద్వారానే జీవిత లక్ష్యాలను సాధించగలం.

ఆధునిక సమాజంలో ఈ ఆరాధన ప్రాధాన్యం చాలా ఉ ంది. ఒక సర్వే ప్రకారం, నవరాత్రి పర్వదినాల్లో తొమ్మిదవ రోజు, దేశవ్యాప్తంగా 4 కోట్లకు పైగా భక్తులు సిద్ధిధాత్రి దేవిని పూజిస్తారని అంచనా. ఈ రోజును మహానవమి అని కూడా అంటారు. ఈ రోజున హెూమం (యజ్ఞం) నిర్వహించడం, బ్రాహ్మణులకు లేదా బాలికలకు భోజనాలు (కన్యా భోజ్) పెట్టడం ఆనవాయితీ. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగార్థులు తమ ప్రయత్నాలలో తిరుగులేని విజయాన్ని సాధించాలని కోరుకుంటూ ఈమెను పూజిస్తారు.

సిద్ధిధాత్రి దేవి సింహంపై కాకుండా, పద్మం (తామర పువ్వు)పై ఆసీనురాలై, నాలుగు చేతులతో దర్శనమిస్తారు. ఆమె చేతులలో గద, చక్రం, పద్మం మరియు శంఖం ఉ ంటాయి. ఈ రోజున భక్తులు ఊదా లేదా మండారిన్ (నారింజ) రంగు దుస్తులు ధరించి పూజలో పాల్గొనడం శు భప్రదంగా భావిస్తారు.

నవదుర్గల ఆరాధనలో ఈ రూపం యొక్క పూజతో, నవరాత్రి ఉత్సవాలు ముగుస్తాయి. తొమ్మిది రోజులపాటు చేసిన పూజ యొక్క ఫలాలను ఈ దేవి ప్రసాదిస్తుందని నమ్మకం. ఈమెను పూజించడం ద్వారా ఇహలోక, పరలోక సుఖాలను పొందవచ్చని, మరియు మోక్షం సులభమవుతుందని భక్తుల విశ్వాసం.

తాజా గణాంకాల ప్రకారం, మహానవమి నాడు దేశంలోని ప్రధాన ఆలయాలలో హెూమం (యజ్ఞం) మరియు దేవతా కల్యాణ కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. ఈ రోజున భక్తుల హాజరు సాధారణ రోజులతో పోలిస్తే 90% వరకు పెరుగుతుంది. ఈ ఆరాధన కేవలం మతపరమైనదే కాకుండా, కష్టాల నుండి గట్టెక్కే సంకల్ప శక్తికి, మరియు పరిశుద్ధమైన జ్ఞానానికి ప్రతీకగా నిలుస్తోంది.

సిద్ధిధాత్రి ఆరాధన భక్తులకు నేర్పే పాఠం %-% ధ్యానం, నిరంతర సాధన ద్వారానే జీవితంలో అంతిమ లక్ష్యాలను, పరిపూర్ణతను పొందగలం. సకల శక్తులు మనలోనే ఉన్నాయని, వాటిని జాగృతం చేసుకోవడమే అసలైన విజయం అని ఈ దేవి రూపం సూచిస్తుంది.

శ్లోకం 1

సిద్ధగంధర్వ యక్షాద్యైరసురైరమరైరపి ।
సేవ్యమానా సదా భూయాత్ సిద్ధిదా సిద్ధిదాయినీ ॥

అర్థం:

సిద్ధులు, గంధర్వులు, యక్షులు, అసురులు మరియు దేవతలచే నిరంతరం పూజించబడే సిద్ధిధాత్రి దేవి! సమస్త సిద్ధులను ప్రసాదించే నువ్వు మాకు శుభాన్ని ప్రసాదించు గాక!

శ్లోకం 2

ఓం దేవి సిద్ధిధాత్రియై నమః ॥

అర్థం:

ఓ సిద్ధిధాత్రి దేవి! నీకు నా నమస్కారాలు. నీ దయచేత భక్తులు అష్టసిద్ధులను, జ్ఞానాన్ని మరియు జీవితంలో విజయాన్ని పొందుతారు.

ఈ విధంగా మహానవమి రోజున సిద్ధిధాత్రి దేవి ఆరాధన, తొమ్మిది రోజుల భక్తికి పరిసమాప్తి. ఇది సకల శు భాలు, సిద్ధుల కలయికకు, మరియు ప్రతి ఒక్కరి అంతిమ ఆధ్యాత్మిక గమ్యానికి దిక్సూచిగా నిలుస్తుంది.



# తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

## హనుమంత వాహనంపై ఊరేగిన శ్రీవారు

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు సోమవారం ఉ దయం 8 గంటలకు శేషాచలాధీశుడు శ్రీ కోదండ రాముని అవతారంలో ధనుస్సు, బాణం ధరించి తన భక్తుడైన హనుమంతునిపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధుడైన ఆంజనేయుడు వేంకటాద్రివాసుని మూపున వహించి దర్శనమిచ్చారు. గురు శిష్యులైన శ్రీరామ హనుమంతులు తత్త్వ వివేచన గావించిన మహనీయులు కనుక వాహ్య వాహకరూపంలో ఈ ఇరువురిని చూసిన వారికి పుణ్య ఫలం లభిస్తుంది. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వర్ణరథంపై శ్రీమలయప్ప స్వామివారు భక్తులను కటాక్షిస్తారు. రాత్రి 7 గంటలకు గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ,

# సమాజసేవకు “లయన్స్ క్లబ్ ఆముదాలవలస” సిద్ధం





### - హాంగర్ ఫీడింగ్, వైద్యశిబిరాలకు ప్రాధాన్యతనిస్తాం

### - నూతన అధ్యక్షులు జె.కె.వెంకుబాబు

**ఆముదాలవలస, జయజయహే**

సమాజసేవకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆముదాలవలస సిద్ధమని, నూతన అధ్యక్షులు జె.కె.వెంకుబాబు అన్నారు. స్థానిక ఒక ప్రైవేట్ హాల్ లో లయన్స్ క్లబ్ ఆముదాలవలస నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకరణ మహోత్సవం జరిగింది. జిల్లా గవర్నర్ లయన్ డి.సూర్యప్రకాష్, జిల్లా మొదటి వైస్ గవర్నర్ లయన్ కె.వి.సుబ్బరాజు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకరణ చేయగా, క్లబ్ ఎక్సటెన్షన్ చైర్మన్ గా లయన్ పొన్నాడ.రవి కుమార్, లయన్ వి.వి.రంగనాథ్ వ్యవహరించారు. అనంతరం నూతన అధ్యక్షులు లయన్ జె.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ నూతన క్లబ్ ఏర్పాటవటానికి లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ముఖ్య కారకులని, సామాజిక సేవలతో ముందుకు వెళ్తామని, ముఖ్యముగా హాంగర్ ఫీడింగ్, వైద్యశిబిరాలకు అధిక ప్రాధాన్యతనిస్తామన్నారు. ఇందులో భాగముగా ఎక్సటెన్షన్, జిల్లా ఎన్విరాన్మెంట్ చైర్మన్ లయన్ పొన్నాడ.రవికుమార్ మాట్లాడుతూ అధ్యక్షులు జేకే. వెంకుబాబు బృందానికి ప్రత్యేక అభినందనలని, ఆముదాలవలస క్లబ్ కు, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ తరుపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగం కావాలని, మొక్కలను నాటి, వాటి సంరక్షణ బాధ్యతను చేపట్టాలని, అందుకు ఎన్ని మొక్కలు కావాలన్నా ఉచితంగా అందిస్తామన్నారు. నూతనకార్యవర్గ సభ్యులు కార్యదర్శి బోయిన.సునీత, కోశాధికారి పొన్నాడ.రోషిని, ఉపాధ్యక్షులు గుడ్ల.అప్పల నరసింహులు, మొదలవలస. రవికుమార్, సహ కార్యదర్శి పి.సురేష్ బాబు, మెంబర్షిప్ ఛైర్పర్సన్ డా.బగాన.కార్తికేశ్వర రావు, మార్కెటింగ్ ఛైర్పర్సన్ పి.శివకుమార్, అడ్మినిస్ట్రేటర్ వి.రమేష్ కుమార్, డైరెక్టర్స్ పి.శంకర రావు, బి.నాగేశ్వర రావు, కుప్పిలి.సత్యన్నారాయణ, రత్నాకర్, నూతన క్లబ్ సభ్యులు ప్రమాణ స్వీకరణ చేశారు. అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత యడ్ల. గోపాల్ రావు, రాష్ట్ర రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పి.జగన్ మోహన్ రావులను ఘనంగా సత్కరించి, ప్రశంసాపత్రాన్ని అందించి, మేళతాళాలు, వేదపండితుల ఆశీర్వాదాలతో సువర్ణ కంకణం అందించారు. ఈ కార్యక్రమంలో ఆముదాలవలస ప్రముఖులు, వక్తలు, ఆధ్యాత్మిక, విద్యావేత్తలు, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మెంటార్ నటుకుల.మోహన్, కార్యదర్శి టెక్కం. రామ్ గోపాల్, బోగెల. ఉమా మహేశ్వర రావు, లయన్స్ క్లబ్ హర్షవల్లి డీసి హారికప్రసాద్, నరసన్నపేట లయన్స్ క్లబ్ సభ్యులు, ఇతర స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.



## రోటరీ బ్యాడ్మింటన్ విజేతలు కాకినాడ, విజయనగరం టీంలు

**విశాఖపట్నం, జయజయహే**

రోటరీ క్లబ్ గ్రేటర్ విశాఖ ఆధ్వర్యంలో రైల్వే ఇండోర్ స్టేడియంలో ఉత్కంఠభరితంగా జరిగిన మెగా బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో డబుల్స్ విభాగంలో చాంపియన్లు గా రోటరీ క్లబ్ కాకినాడ టీం సంకీర్త్, కాటన్ జోడి కైవసం చేసుకున్నారు. రన్నరప్‌లుగా రోటరీ క్లబ్ విజయనగరం టీం హర్ష, అరుణ్ జోడి విజయం సాధించారు. తృతీయ స్థానంలో రోటరీ క్లబ్ గ్రేటర్ విశాఖ టీం రాజశేఖర్, సునీల్ జోడి నిలిచారు. సింగిల్స్ విభాగంలో ఛాంపియన్ గా పైడిరాజు (రోటరీ క్లబ్ విజయనగరం ఫోర్ట్) రన్నర్ గా హర్ష (రోటరీ క్లబ్ విజయనగరం) విజయం సాధించారు. విజేతలకు రోటరీ క్లబ్ గ్రేటర్ విశాఖ ప్రెసిడెంట్ చింతా నేతాజీ, సెక్రటరీ పి. భాస్కర్ నరేంద్ర జగన్, పాస్టర్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సిహెచ్. కిషోర్ కుమార్, ఎం.డి. యాసిన్ బాబా ట్రోఫీలను అందజేశారు.



## గానుగ పెంటలో రాష్ట్ర పోషక మహోత్సవాలు

**కొండాపురం, జయజయహే**

నెల్లూరు జిల్లా కొండాపురం మండలం గానుగపెంట గ్రామంలో సోమవారం రోజు గ్రామ పంచాయతీ సచివాలయం పరిధిలో 8వ రాష్ట్రీయ పోషణ మహోత్సవాలలో భాగంగా ఐసిడిఎస్, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది తో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ ఎస్.సుజాత, సిహెచ్ఓ ఎస్ చెంచు రామయ్య, టీడీపీ పంచాయతీ నాయకులు కిలారి నరేంద్ర, అంగన్వాడి కార్యకర్తలు పి. సీతామహాలక్ష్మి, టి. మహేశ్వరి, సిహెచ్. కళ్యాణి, జి. సుభాషిని పాల్గొని చిన్నపిల్లల తల్లులకు, బాలింతలకు పోషక ఆహారం గురించి అవగాహన కల్పించారు. అలాగే ఆరోగ్య సిబ్బంది, ఏ ఎన్ ఎం లు, ఎం ఎల్ ఎం , ఆశ వర్కర్లు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరైనారు.



## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ

**అనకాపల్లి, జయజయహే**

అనకాపల్లి లో శ్రీ గౌరీ పరమేశ్వరుల అమ్మవారిని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ సోమవారం దర్శించుకున్నారు. ఎంపీ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. తదుపరి ఎన్టీఆర్ ఆస్పత్రి లో జరిగిన స్వస్తినారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఆరోగ్యవంతమైన స్త్రీ - శక్తివంతమైన కుటుంబం తయారు చేయగలరని చెప్పారు. తదుపరి అనకాపల్లి జిల్లా వెలమ భవన్లో జరిగిన కార్యక్రమంలో కూడా ఎంపీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, టి డి పి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాడి రత్నాకర్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కె. సురేంద్రమోహన్, బిజెపి సీనియర్ నాయకులు చొక్కాకుల వెంకటరావు, ఈర్లే శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.





## నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న చొక్కాకుల లక్ష్మీ, జ్యోతి

**విశాఖపట్నం, జయజయహే**

మురళీనగర్ లో యర్రా సుజాత నూతన గృహప్రవేశ వేడుకలో వికె పిసిపి ఐఆర్ యుడిఎ మాజీ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి, మరియు చొక్కాకుల జ్యోతి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బయలుపూడి రమణ శ్యామల గౌరీ దంపతులు, సిరికి పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణతో పేద, మధ్య తరగతి ప్రజలకు గిఫ్ట్ ఇచ్చిన కూటమి ప్రభుత్వం

### మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**అనంతగిరి, జయజయహే**



అనంతగిరి మండలం కాశీపట్నం పంచాయతీలో మండల అధ్యక్షుడు బుజ్జి బాబు ఆధ్వర్యంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటిస్తూ ఇంటింటికి వెళ్లి కిరాణా దుకాణాలులో ప్రజలను కలుస్తూ నూతన జీఎస్టీ సంస్కరణ విధానం కోసం వివరించారు. ఏ ఏ సరుకుల పైన ప్రజలకు ఎంత లబ్ది చేకూరుతుంది అనే దాని గురించి వివరించారు. ప్రతీ కుటుంబానికి 15వేల వరకు లాభం కలుగుతుందని వ్యవసాయ యంత్రాంగాలపై 12శాతం నుండి 5శాతం కి తగ్గింది అని బియ్యం పాలు కూరగాయలపై 0శాతం జీఎస్టీ అని ఐటీ ఉద్యగుల వరంగా జీఎస్టీ తగ్గింపు జీఎస్టీ సంస్కరణ వలన యువత వెలుగులు మరియు నూతన ఒరవడి ఆరంభమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆనందరావు, క్లస్టర్ ఇంచార్జ్ జోగులు నిర్మలా,యూనిట్ ఇంచార్జ్ లు లక్ష్మణ్,సుందర్, నరేంద్ర, టీడీపీ సీనియర్ నాయకులు వీరమల్లు,శివ పుష్పానందం, శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.



## అరకు ఎంపీ కి మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ప్రాథమిక ఆసుపత్రుల వైద్యులు

**గుమ్మ తనూజరాణి.**

**అరకులోయ, జయజయహే**

అరకు ఎంపీ కు కలిసి ఆందోళన ప్రణాళిక సమర్పణ నోటీసు కాపీ ఇచ్చి తమ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించిన ఏపీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వైద్యుల సంఘం. ఇప్పటికే ప్రభుత్వానికి సమ్మె నోటీసులు అందించామని గడువు ముగిసిన గాని ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రాలేదని విధులకు బహిష్కరించి నియోజకవర్గ జిల్లా ప్రధాన కార్యాలలో ర్యాలీతో నిరసన చేపడుతామని మా ఉద్యమం ప్రజలకు వ్యతిరేకంగా కాదని మా చట్టబద్ధమైన డిమాండ్ల పట్ల దీర్ఘకాలిక ఉదాసీనతకు వ్యతిరేకంగా ఉందని మేము స్పష్టం చేయాలనుకుంటున్నాం ప్రకృతి వైపరీత్యాలు కోవిడ్ వంటి ఆరోగ్య అత్యవసర పరిస్థితులలో కూడా మేము నిరంతరం ప్రజలకు సేవ చేస్తున్నాము .అయినప్పటికీ నిరంతరం నిర్లక్ష్యం ప్రజాస్వామ్య నిరసన కోసం తమకి మా సమస్య తెలపవలసి వచ్చిందని .మా న్యాయమైన లక్ష్యానికి మద్దతు ఇవ్వాలని మా ఫిర్యాదులను ఉన్నత అధికారులకు తెలియజేయాలని. అరకు ఎంపీ కు అభ్యర్థించిన రాష్ట్ర ప్రాథమిక ఆసుపత్రుల వైద్య బృందం. వైద్యురాలైన గిరిజన బిడ్డ మన అరకు ఎంపీ. డా. గుమ్మ తనూజరాణి ప్రాథమిక ఆసుపత్రుల వైద్యుల సమస్యలను క్లుప్తంగా విని వైద్యుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తానని భరోసా కల్పించారు.

## నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎమ్.హరితను కలిసిన రాజన్న ఆలయ ఈవో

**వేములవాడ టౌన్, జయజయహే**



రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన హరిత, ఐ.ఏ.ఎస్. ని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈ.వో ఎల్. రమాదేవి కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈవో పూల మొక్కతో శుభాకాంక్షలు తెలిపి, ఆలయం తరపున శాలువాతో సత్కరించారు. ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. చివరగా, ఈవో ఎల్. రమాదేవి స్వామివారి ప్రసాదాన్ని కలెక్టర్ అందించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై, ప్రస్తుత పనుల పురోగతిపై ఆరా తీశారు.

# దివ్యాంగులకు పరికరాల పంపిణీ






**పద్మనాభం, జయజయహే**

దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం నింపేలా అండగా నిలవాలని యువ నాయకుడు గంటా రవితేజ అన్నారు. పద్మనాభం మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ది ఎబిలిటీ పీపుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు అవసరమైన పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులను ఆదుకోవడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దివ్యాంగులకు వీల్ చైర్స్, వాకర్స్, క్రచెస్, కృత్రిమ అవయవాలను రవితేజ పంపిణీ చేశారు. సోషల్ సెక్యూరిటీ స్కీం కింద 10 మంది లబ్ధిదారులను గుర్తించారు. అనంతరం పద్మనాభం మండలం టిడిపి పార్టీ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోరాడ రమణ, మాజీ జెడ్పీటీసీ కసిరెడ్డి దామోదరరావు, మాజీ ఎంపీపీ కాళ్ల నగేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్చుతాపురంలో బిజెపి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం







## మండల పార్టీ అధ్యక్షులు కొండ్రుపు నాయుడు బాబు

అచ్చుతాపురం జయజయహే

నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరుగుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా అనకాపల్లి భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాజాన సన్యాసినాయుడు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడారి ఆనంద్ కుమార్ గారు %ద% ఎలమంచిలి మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ పిళ్ళా రమా కుమారి ఆధ్వర్యంలో ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం ప్రశాంతి పాలిటెక్నికల్ కళాశాలలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో 206 మంది హెల్త్ చెకప్ చేసుకోవడం జరిగినది. వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మండల అధ్యక్షుడు కూంద్రపు నాయుడు బాబు, పిఏసిఎస్ చైర్పర్సన్ గొంతిన భక్త సాయిరామ్, కిషన్ మోర్చా అధ్యక్షులు జే వి ఎస్ రాజు , దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ ఇబ్రహీం భాషా,పప్పు ఈశ్వర్ రావు , చుక్క అనురాధ, పంచదారల కుమారి, బండారు నాయుడు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైసిపి నేతలపై అక్రమ కేసులు బనాయించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### - వైసిపి పార్టీ మండల అధ్యక్షుడు పద్మారావు

### -ముంచంగిపుట్టులో వైసిపి డిజిటల్ బుక్ ఆవిష్కరణ

ముంచంగిపుట్టు, జయజయహే

రెడ్ బుక్ పేరుతో రాజ్యాంగానికి విరుద్ధంగా వైసిపి నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్న పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వైసిపి పార్టీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ చైర్ పర్సన్ క్యాంప్ కార్యాలయంలో పార్టీ డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ను పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పద్మారావు ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఆదుకోవడానికి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి డిజిటల్ బుక్ తీసుకొచ్చారని అన్నారు. వైఎస్సార్సీపీ శ్రేణులపై కూటమి నాయకులు చేస్తున్న దౌర్జన్యాలను డిజిటల్ బుక్ లో నమోదు చేయాలని, రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, కేవలం వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలను టార్గెట్ చేస్తూ కూటమి ప్రభుత్వం పాలనసాగిస్తుందని విమర్శించారు. రాబోయే రోజుల్లో జగనన్న ప్రభుత్వం వచ్చిన వెంటనే అక్రమ కేసులు ప్రోత్సహించిన, బనాయించిన రాజకీయ నేతలు, పోలీసులపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెసిఎస్ కో ఆర్డినేటర్ జగబంధు, సర్పంచులు బాబురావు, పొర్తిమ్మ, నరసింగరావు, నీలకంఠం, ఎంపీటీసీలు సుబ్బలక్ష్మి, కమల, మండల వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## పీఎం జన్ మన్ గృహాలను పరిశీలించిన హౌసింగ్ పీడీ

### -సకాలంలో ఇళ్లను పూర్తి చేయండి

### - అల్లూరి జిల్లా హౌసింగ్,పీడీ,బాబు నాయక్

అనంతగిరి, జయజయహే

అల్లూరి జిల్లా, అనంతగిరి మండలం, కొత్తూరు పంచాయతీ,పుట్టచింత గ్రామంలో అల్లూరి జిల్లా,హౌసింగ్ డిపార్ట్మెంట్,పీడీ బాబు నాయక్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా అయన గ్రామంలో పీఎం జన్మన్ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి మాట్లాడారు,త్వరిత గతిన ఇళ్లను పూర్తి చేసుకోవాన్నారు. అనంతరం లబ్ధిదారులతో కలసి ఇళ్లను పరిశీలించారు, గ్రామంలో లబ్ధిదారులతో మాట్లాడిన ఆయన ఇప్పటికే ఇల్లు నిర్మించుకున్న వాళ్ళకు రూ. 2,లక్షల39వేలు ఇస్తున్నమన్నారు,లబ్ధిదారులకు పని పూర్తి చేసిన వెంటనే బిల్లులు పెట్టాలని అనంతగిరి హౌసింగ్,ఏఈ నాగేశ్వరావుని ఆదేశించారు,రాష్ట్ర ప్రభుత్వం ఒకో లబ్ధిదారుడికి రూ. 1లక్ష అదనంగా ఇస్తానన్న నిధులు మంజూరు అయితే అవి కూడా లబ్ధిదారుల అకౌంట్ కు నేరుగాజమచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్,పీడీ బాబు నాయక్, ఏఈ నాగేశ్వరావు, సచివాలయం ఇంజనీర్ అసిస్టెంట్,లబ్ధిదారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న గుడివాడ అమర్నాథ్

బుచ్చయ్యపేట, జయజయహే :

మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు విజయరామరాజుపేట తాచేరువంతెనలో విజయరామరాజుపేట గ్రామానికి చెందిన ఆడారి రోహిత్ 13 వడ్డాది గ్రామానికి చెందిన కాళ్ల సత్తిబాబు తాచేరు వంతేనలో గలంతై మృతి చెందిన కుటుంబ సభ్యులను వైఎస్ఆర్సిపిపార్టీ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే తాచేరు కాజ్వేల్ లో



కొట్టుకుపోయి మృతి. చెందుతున్నారని అన్నారు తాచేరు వంతెనలో మునిగి మరణించిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు మనకు తెలిసి ఎన్నో మూగజీవాలు కొట్టిపోతున్నాయని ఆయన అన్నారు వైసీపీ ప్రభుత్వంలో సుమారు 60 లక్షలు నిధులతో కాజ్వేలి నిర్మించామని గుర్తు చేశారు ఇప్పటి ప్రభుత్వం కాజ్వేలి నిర్మించి ప్రజల రవాణా మార్గాలకు చూపాలని అలాగే వడ్డాది విజయరామరాజుపేట శిధిలమైన వంతేలను త్వరితగతిన నిర్మించాలని ఆయన హెచ్చరించారు లేదంటే వైసిపి కార్యకర్తలు నాయకులు ఆధ్వర్యంలో ధర్నా చేపడతామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట వైసిపి నాయకులు దొండానారాయణమూర్తి జడ్పిటిసి దొండ రాంబాబు సర్పంచ్ కోరుకొండ కామరాజు దాడి సూర్య నాగేశ్వరరావు కోవెల జనార్దన్ రావు మరియు సర్పంచులు ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామాలయాలకు శంకుస్థాపన చేసిన గంటా





పద్మనాభం, జయ జయహే

మండలంలో రూ. 1.80 కోట్లతో నిర్మించ తలపెట్టిన రెండు రామాలయాలకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం శంకుస్థాపన చేశారు. రెడ్డిపల్లిలో రూ. 1.20 కోట్లతోనూ.. తునివలసలో రూ. 60 లక్షలతో ప్రతిపాదించిన రామాలయాలకు కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) కింద దేవాదాయ శాఖ నిధులను సమకూర్చింది. రెడ్డిపల్లిలో ఆలయానికి రూ. 20 లక్షలు.. తునివలసలో ఆలయానికి రూ. 10 లక్షలు చొప్పున స్థానికంగా ఆర్థిక సహకారం అందించాల్సి ఉంటుంది. ఆలయాల ప్లాన్ లకు దేవాదాయ శాఖ స్థపతి ఆమోదం తెలియజేశారు. రెండు నిర్మాణాలకు టెండర్లు కూడా ఖరారు చేసిన నేపథ్యంలో నాణ్యతలో రాజీ పడకుండా.. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేయాలని అధికారులను గంటా ఆదేశించారు. రెడ్డిపల్లి మెయిన్ రోడ్ లోని డ్రైనేజీని పరిశీలించి.. పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోరాడ రమణ, కూటమి నాయకులు కసిరెడ్డి దామోదరరావు, చిక్కాల విజయ్ బాబు, కాళ్ల నగేష్ కుమార్, కంటుభుక్త వెంకటలక్ష్మి, కర్నీడి శ్రీరాములు, ఆవాల గంగరాజు, వాళ్ల నందిని, పావని, ఆర్.ఎస్.ఎ.ఎన్.మూర్తి, జి.పెద్ద ఎర్రి నాయుడు, ఈగల శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.



## జీనబాడు సెక్టార్‌లో 8వ పోషణ మహోత్సవం

అనంతగిరి, జయజయహే:

అల్లూరి జిల్లాలో 8వ పోషణ మహా వారోత్సవాలలో భాగంగా అనంతగిరి మండలంలోని జీనబాడు సెక్టర్ పరిధిలో గల జీనబాడు,కొర్ర పర్తి అంగన్‌వాడీ కేంద్రంలో సెక్టర్ సూపర్వైజర్ ఎస్.వరలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ వరలక్ష్మి మాట్లాడుతూ పోషణ్ మహా వారోత్సవాలు, వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. తల్లులు పిల్లలకు పౌష్టికాహారం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నామన్నారు. చిన్నారులకు స్థానికంగా దొరికే మూడి సరుకులతో పిల్లలతో వివిధ రకాల బొమ్మలు తయారు చేయించి వాటి ఉపయోగాలు గురించి తెలియజేసారు, అలానే పిల్లలతో వాటి వివరాలు ఆటపాటలతో బోధించటం వల్ల పిల్లలతో అవగాహనా శక్తి,మెదడు బాగా పనిచేయడం జరుగుతుందన్నారు. పిల్లలు తయారు చేసిన రకరకాల బొమ్మలను వాటి ఉపయోగాలను వాళ్ళ తల్లులు ముందు చెప్పించడం జరిగిందన్నారు. గర్భిణీలకు,తల్లులకు, పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలు అండగా ఉంటా యని ఆమె అన్నారు. కార్యక్రమంలో సెక్టర్ సూపర్‌వైజర్ ఎస్.వరలక్ష్మి, జీనబాడు,కొర్ర పర్తి అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, ఘర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



## గూగుల్ భూసేకరణ అవాంతరాల సృష్టికర్తలపై గంటా ఆగ్రహం

### రైతులకు తెలీకుండానే వారి పేర్లతో కోర్టుకు వెళ్లడంపై నిగ్గు తేల్చాలని ఆదేశం

### మరణించిన రైతు పేరు ఉండడం పట్ల విస్మయం

విశాఖపట్నం, జయజయహే

ఆనందపురం మండలం తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ భూ సేకరణకు అవాంతరాలు సృష్టించే ప్రయత్నాల పట్ల భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో కీలక పాత్ర పోషించిన పెద్దలకు బినామీగా వ్యవహరించి ఉత్తరాంధ్ర భూ దందాలలో చక్రం తిప్పిన వ్యక్తి ప్రోద్భలంతో రైతులకు తెలీకుండా కోర్టులో కేసు నమోదు కావడాన్ని జిల్లా యంత్రాంగం సహా ఎమ్మెల్యే సీరియస్ గా తీసుకున్నారు. ఈ పరిణామంపై ఎం.వి.పి. కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గంటా, ఆర్డీఓ సంగీత్ మాధుర్ తర్లువాడ రైతులతో సోమవారం సమావేశమయ్యారు. కోర్టులో కేసు వేసిన విషయమే తమకు తెలీదని రైతులు చెప్పారు. మరణించిన రైతు పేరు కూడా కేసులో ఉందన్న సమాచారం విస్మయానికి గురి చేసిందని పేర్కొన్నారు. గత కొన్నాళ్లుగా ప్రభుత్వ భూ సేకరణ ప్రయత్నాలను ఆటంక పరిచేలా తమను తప్పుదారి పట్టిస్తున్నారని ఆ బినామీ వ్యక్తి గురించి ఎమ్మెల్యేకు.. ఆర్డీఓకు రైతులు తెలియజేశారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన గంటా.. తక్షణమే పోలీస్ కేసు నమోదు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మరణించిన రైతు పేరు ఆ కేసులో ఉండడాన్ని ప్రస్తావిస్తూ.. ఆ రైతు తరపున వకాల్తా ఎలా దాఖలు చేశారో నిగ్గు తేల్చాలని సూచించారు. విశాఖ ఐటీ గతిని మార్చే గూగుల్ డేటా సెంటర్ వంటి అంతర్జాతీయ సంస్థ కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేస్తున్న భూసేకరణకు తప్పుడు దారిలో అడ్డుపడుతున్న వారికి గుణపాఠం చెప్పేలా కఠిన చర్యలు ఉండాలని అన్నారు.



## ఫోటోగ్రాఫర్ యూనియన్ అధ్యక్షుడిగా శేషు ఎన్నిక

గొల్లప్రోలు, జయజయహే

గొల్లప్రోలు మండలం ఫోటో గ్రాఫర్ యూనియన్ ఎన్నికలు జరిగాయి. మండలంలోని సుమారు 35 మంది ఫోటో గ్రాఫర్లు ఉండగా 25 ఓట్లు వచ్చినట్లు తెలిపారు. అందులో 18 ఓట్లు కేశవమతం శేషుకి పోల్ అవ్వగా అధ్యక్షుడిగా నియమించారు. కార్యదర్శిగా బండారి రమణ, ఉపాధ్యక్షుడిగా సూరిబాబు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ మండలంలో ఉన్న ఫోటోగ్రాఫర్ల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రెండేళ్ల పదవీకాలంలో యూనియన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అధ్యక్ష, కార్యదర్శిగా ఎన్నికైన కేశవమతం శేషు, బండారి రమణలను ఫోటోగ్రాఫర్లు అందరూ పూలమాలలు వేసి, దుశ్శాలువతో సత్కరించారు.

# మదర్స్ లవ్ గార్డెన్ కంప్యూటర్ ల్యాబ్‌ను సంపూర్ణ హస్తాలతో ప్రారంభించిన అల్లూరి జిల్లా కలెక్టర్







**అరకులోయ, జయజయహే**

అరకులోయ స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు ఈ అధ్యక్షతన,అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ( ఐ.ఏ.ఎస్) ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీ పూజ(ఐ.ఏ.ఎస్) భద్రాచలం బిఈడి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రభుదయాల్ కళాశాలలో నూతనంగా ఏర్పరిచిన మదర్స్ లవ్ గార్డెన్ కంప్యూటర్ ల్యాబ్ ను ఇరువురి సువర్ణ హస్తాలతో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ మా కళాశాలను సందర్శించడం ఎంతో ఆనంద దాయకమని, వారి వారి తల్లి పేరున ఒక్కో మొక్కను నాటి కళాశాలను ఉద్యానవనంలా అభివృద్ధి చేయడంలో వారి వంతు కృషి చేసినందుకు ఎంతో ఆనందదాయకమని, కళాశాలలో విద్యార్థులకు అవసరమైన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించి వారి ఉన్నత విద్యకు అవసరమైన టెక్నికల్ స్కిల్స్ నేర్చుకోవడానికి కంప్యూటర్లు ఎంతో అవసరం కాబట్టి వాటిని ప్రారంభించినందుకు ఆయన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ప్రభుదయల్ సేవలు చిరస్మరణీయమని ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క జీవితాలను సరిదిద్దే మార్గదర్శకులుగా ఉంటారని, అందుకని వారు విద్యార్థుల జీవితాలను చక్కబెట్టడానికి తగిన చర్యలు తీర్చుకోవాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు చాలా నైపుణ్యాలు కలిగి ఉంటారని, వాళ్ల నైపుణ్యాలను విద్యార్థుల అభివృద్ధికి ఉపయోగించాలని ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల దినదినాభివృద్ధి చెందుతుందని, మదర్స్ లవ్ గార్డెన్ ఆలోచన ఎంతో అభినందించదగిన విషయమని ప్రతి ఒక్కరు తల్లి పేరును ఒక మొక్కను నాటడం వల్ల ప్రకృతి పట్ల సమాజం పట్ల వారు బాధ్యత కలిగి మెలగడానికి ఇది ఒక మంచి అవకాశం అని,దీనికి వెనకుండి నడిపిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కృషి ఎంతో ఉందని ప్రభుదాయాలు లాంటి ఉపాధ్యాయుడు ఎంతోమందిని ఉపాధ్యాయులుగా తయారు చేశారు కాబట్టి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు వాళ్ల విద్యార్థులు కూడా ఉన్నత స్థాయిలో ఉంచడానికి కృషి చేయాలని ఆయన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ.టి.డి.ఏ. ప్రాజెక్టు ఆఫీసర్ తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ. ఇది మహిళా కళాశాల కావడం వలన ఇక్కడి నుంచే మహిళా సాధికారత,అభివృద్ధి ప్రారంభించి మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా కృషి చేయాలని, దానికి నేను ఎల్లవేళలా నా సహాయ సహకారాలు అందిస్తానని ఆమె తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం బిఈడి కళాశాల ప్రిన్సిపల్ ప్రభుదాయల్ మాట్లాడుతూ. మనం మన వృత్తిపట్ల బాధ్యత కలిగి విద్యార్థులకు న్యాయం చేస్తే ప్రకృతి మనకు సహకరించి మన బిడ్డలు కూడా అభివృద్ధి చెందుతారని ఉపాధ్యాయులు ఎప్పుడు నిత్య విద్యార్థిగా ఉండి విద్యార్థులు కొత్త కొత్త విషయాలను తెలియజేసి వారి యొక్క అభివృద్ధికి కృషి చేయాలని,ఆయన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇతర అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది. విద్యార్థినులు భద్రాచలం బిఈడి కళాశాల పూర్వ విద్యార్థులందరూ కలిసి ప్రభుదయాలు కు పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ,వారు ఆ కళాశాలలో ఉన్న అనుభవాలను పంచుకుంటూ, గురువును గౌరవిస్తూ, సన్మానించి,గురువులు ఋణం ఎన్నటికీ తీర్చుకోలేనిదని ఆయనను అభినందిస్తూ ఆయన సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్ బాటనీ డిపార్ట్‌మెంట్ అధ్యాపకులను వారు అభినందించడం జరిగింది.



## విజయరామరాజుపేట బ్రిడ్జి పనులు త్వరలో పూర్తి చేస్తాం

**చోడవరం, జయజయహే**

చోడవరం వడ్డాది మధ్యలో గల విజయరామరాజుపేట వద్ద కొట్టుకుపోయిన కాజ్వే స్థానంలో ప్రారంభించిన నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పనులు వీలైనంత త్వరలో పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పనులు పురోగతి గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. దయచేసి ప్రజలు కాలవ పక్కన ఏరు పక్కన వర్షాలు పడుతున్నాయి కాబట్టి నీరు ఎక్కువ ప్రవాహం ఉండటం వల్ల మీరు ఏరు దాటే ప్రయత్నాలు చేయకూడదని, అవసరమైతే ప్రత్యన్యమాయి మార్గాలు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తామని అన్నారు. చనిపోయిన రెండు కుటుంబాలకు నా సొంతంగా ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాలను పరామర్శించారు.



## వాసవి క్లబ్ రీజనల్ సెక్రటరీ నాగజ్యోతికి ఘన సన్మానం

**నర్సీపట్నం, జయజయహే**

నర్సీపట్నం ఉమానారాయణ గ్రాండ్‌లో నిర్వహించిన వాసవి క్లబ్ రీజనల్ కాన్ఫరెన్స్‌లో వాసవి క్లబ్ రీజనల్ సెక్రటరీ కలగర్ల నాగజ్యోతి కి ఘన సన్మానం జరిగింది.రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఇంటర్నేషనల్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్ అయిన ఆమె వాసవి క్లబ్ కు చార్టర్ ప్రెసిడెంట్ గా, జోన్ చైర్మన్ గా, రీజనల్ సెక్రటరీ వంటి అనేక పదవులను అలంకరించి, వాసవి క్లబ్ అభివృద్ధికి మహిళా శక్తి వృద్ధికి విశేష కృషి చేశారు. ఈ సేవలకు గుర్తింపుగా ఈ సన్మానం నిర్వహించారు. వాసవి క్లబ రీజనల్ చైర్‌పర్సన్ వెలగ నారాయణరావు, వాసవి క్లబ్ ప్రముఖులు చేతుల మీదుగా ఘనసన్మానం అభినందన సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ, ఐఈసీ ఆఫీసర్లు, జిల్లా అధికారులు, వివిధ ప్రాంతాల వాసవి క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు. రీజియన్‌లోని 9 వాసవి క్లబ్ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.





## సరస్వతీ దేవి అలంకరణలో శ్రీ పోలమాంబ దర్శనం

### విద్యార్థులకు పుస్తకాలు, అందజేసిన వడిగెళ్ల వేణుగోలరావు దంపతులు

**మక్కువ, జయజయహే**

దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం, శంబర గ్రామంలో వేంచేసియున్న శ్రీ పోలమాంబ అమ్మవారి సన్నిధిలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఎనిమిదో రోజు సప్తమి సోమవారం నాడు శ్రీ పోలమాంబ అమ్మవారు సరస్వతి దేవి అలంకారంలో భక్తకోటికి దర్శనం ఇచ్చారు. సరస్వతి దేవి అలంకరణలు దర్శనమిచ్చిన శ్రీ పోలమాంబ అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు పుస్తకంలో పెన్నులు వగైరా పంపిణీ శంబర గ్రామం వాస్తవ్యులు వడగళ్ల వేణు దంపతులు పంపిణీ చేశారు. గడిచిన కొన్ని నెలలుగా వడిగళ్ళ వడిగెళ్ళ గోపాలరావు దంపతులు విద్యార్థులకు పుస్తకాలు, కళాలు ఉచితంగా అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులకు, విద్యార్థిని విద్యార్థులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాసరావు తగు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు సిబ్బందితో పాటు వందలాది మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరించిన వైసిపి నాయకులు

**మాడుగుల, జయజయహే**

రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై జరుగుతున్న దాడులపై సమగ్ర పరిశీలన జరిపేందుకు రాష్ట్ర పార్టీ ప్రవేశపెట్టిన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని సోమవారం మాడుగుల లో వైసిపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పక్షపాత వైఖరిని విడనాడాలని వైసీపీ వారిపై దాడులు సహించరాని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజారాం, గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సేనాపతి కొండలరావు, పార్టీ నాయకులు పెరుమాళ్ళ వెంకటరావు, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, శ్రీనాథ్ జగ్గారావు, నాగోజి శ్రీనివాసరావు, షేక్ ఉన్నిష,రాము తదితరులు పాల్గొన్నారు.



## సాహస బాలిక సాహితీకి ఆర్యవైశ్య ప్రముఖుల ఘన సన్మానం

**నర్సీపట్నం, జయజయహే**

నర్సీపట్నం ఉమా నారాయణ గ్రాండ్‌లో జరిగిన వాసవి క్లబ్ రీజనల్ కాన్ఫరెన్స్లో సాహస బాలిక సాహితీకి ఘన సన్మానం జరిగింది. తల్లిని మించిన తనయగా నిరూపించుకుని సాహితీ చిన్న వయసులోనే అనేక అవార్డులు, రివార్డులు సాధించి తన ప్రతిభతో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య వర్గానికి గర్వకారణంగా నిలుస్తోంది. అనేక రంగాల్లో ముందంజలో ఉంటూ యువతకు ప్రేరణగా నిలుస్తున్న సాహితీని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాటర్స్ డే సందర్భంగా సన్మానించారు. వాసవి క్లబ్ రీజనల్ చైర్‌పర్సన్ వెలగ నారాయణరావుతో పాటు వాసవి క్లబ్ ప్రముఖులు ఘన సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు, అధికారులు, ఐ ఈ సి ఆఫీసర్లు, వివిధ ప్రాంతాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శాంతి స్వరూపిణి దేవి ఆలయం వద్ద పిల్లలకు చిత్ర పటాలు పంపిణి చేసిన పొట్నూరు వాసు, ఆశ దంపతులు

**విశాఖపట్నం, జయజయహే**

దసరా నవరాత్రుల్లో అమ్మవారు రోజుకో రూపంలో మనకు దర్శనమిస్తారనే విషయం తెలిసిందే. అయితే.. ఈ నవరాత్రుల్లో అన్ని రోజులు అమ్మవారి ఆరాధనకు అత్యంత ముఖ్యమైనవే. కానీ మూలా నక్షత్రం వచ్చే రోజు అంటే అమ్మవారికి అత్యంత ప్రీతికరమైనదని పండితులు చెబుతారు. ఇంకా చెప్పాలంటే.. ఈ మూల నక్షత్రం అనేది సరస్వతి అమ్మవారి జన్మ నక్షత్రం. అందుకే ఈ మూల నక్షత్రానికి అంతటి మహత్తు ఉందని చెబుతారు. ఈ మూల నక్షత్రం రోజు తెలుపు రంగు వస్త్రాలు ధరించి అమ్మవారిని ఆరాధించాలి. ముఖ్యంగా..ఈ రోజున పిల్లలు సరస్వతీ దేవి మంత్రాలు చదవడం, అమ్మవారిని పూజించడం, పుస్తకాలు, పెన్నుల పంపిణీ చేయడం వల్ల పిల్లలు చదువు, ఆటలు, ఉద్యోగాల్లో బాగా రాణిస్తారు అని నిమిత్తం. రేసపువాణిపాలెం శాంతి స్వరూపిణి దేవి ఆలయం వద్ద సరస్వతి పూజ కార్యక్రమం రెండు వందలమంది పిల్లలు పూజలో కూర్చున్నారు, ఈ పూజలో కూర్చున్న పిల్లలకు శ్రీ శాంతి స్వరూపిణి దేవి చిత్ర పటాలు పంపిణి చేసిన వైస్సార్సీపీ విశాఖ సోషల్ మీడియా విశాఖ జనరల్ సెక్రటరీ



పొట్నూరు వాసు ఆశ దంపతులు, అంగరంగ వైభవంగా జరుగుతున్నా ఈ సరస్వతి దేవి పూజలో పిల్లలకు అన్నీ పూజ సామాగ్రితో ఎవ్వరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా శ్రీ శాంతి స్వరూపిణి ఆలయకమిటీ నిర్వహిస్తుంది.



For a pure tomorrow.. జయహో

# దశల వారీగా వార్డుల్లో సమస్యలు పరిష్కరిస్తాం

**-మున్సిపల్ సమావేశం లో చైర్ పర్సన్, కమీషనర్ హామీ**

**- అపరిష్కృత పనులపై సభ్యులు ధ్వజం**

**జంగారెడ్డిగూడెం, జయజయహే:**



మున్సిపాలిటీ పరిధిలో తిష్ట వేసిన ప్రజా సమస్యలు పరిష్కరించాలని సోమవారం జరిగిన కౌన్సిల్ సమావేశం లో పలువురు సభ్యులు గళ మెత్తగా దశల వారీగా వాటిని పరిష్కారం చేస్తాం అని కమీషనర్ వారిని శాంత పర్చారు. చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సమావేశంలో అధికార ప్రతి పక్ష కౌన్సిలర్ లు తమ వార్డుల్లో ఇబ్బందులు ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న పనులు గురించి ప్రస్తావించటం ద్వారా తమ ఆవేదన, అసంతృప్తిని వ్యక్త పరిచారు. తమ పదవీ కాలం కొద్ది మసాలే కాబట్టి ఈ లోగా వార్డుల్లో పెండింగ్ పనులు పూర్తి చెయ్యాలని కోరారు. వైస్ చైర్మన్ ముప్పిడి ఆంజనేయులు మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రస్తుత వైసీపీ పాలక వర్గం లోనే అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయని పేర్కొన్నారు. దీర్ఘ కాలంగా గోతుల మయంగా ఉన్న ప్రధాన రోడ్ల అభివృద్ధి చేశామని తెలిపారు. బుట్టాయి గూడెం రోడ్డు, మార్కెట్ నుంచి సాలి పేట మీదుగా త్రివేణి రోడ్డు,విద్యార్థిగా ఉన్న నాటి నుంచి అభివృద్ధి కి దూరంగా ఉన్న సూర్య కాలేజీ మార్గం తమ టైమ్ లో పూర్తి చేసాం అన్నారు. అలాగే పలు అంతర్ గత రోడ్లు వేసాం అన్నారు. ప్రస్తుతం టెండర్ దశలో ఉన్న శ్రీనివాసపురం బైపాస్ వరకు రూ 1.40లక్షలతో రోడ్డు పూర్తి అయితే ప్రజలు సంతోషపడతారన్నారు. అదేవిధంగాబోసు బొమ్మ సెంటర్ నుంచి కోర్టు వరకు ఏలూరు రోడ్డు, అశ్వారావుపేట మార్గం లో ఎం పి డి ఓ ఆఫీస్ నుంచి బైపాస్ వరకు గోతులు తో ఉన్న ప్రధాన మార్గాలు పూర్తి చేయాలని కోరారు. దీనిపై సీనియర్ కౌన్సిలర్ రాష్ట్ర, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి రామ చంద్ర రాజు స్పందిస్తూ ఏలూరు రోడ్డు రూ 2కోట్ల అంచనా తో త్వరలో నిర్మాణం జరిగినుందని తెలిపారు. అలాగే రూ 80 లక్షల అంచనా తో అశ్వారావుపేట మార్గం కూడా పూర్తి కానున్న దాని పేర్కొన్నారు. గ్రేడ్ 1.మున్సిపాలిటీని అప్ గ్రేడ్ చెయ్యాలనివినతి పత్రం ఇచ్చామని త్వరలో కౌన్సిలర్ లు అందరం చైర్మన్ సహా ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ ద్వారా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను కలిసి నిధులు ఇవ్వాలని కోరుదామని అన్నారు. మరో కౌన్సిలర్ కంచర్ల తమ వార్డులో అపారి శుధ్యయం తాండ విస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వీధి మాత్రమే శుభ్రం జేస్తున్నారని వాపోయారు. అలాగే 27వ వార్డ్ కౌన్సిలర్ నేట్రు సుబ్బలక్ష్మి తమ వార్డ్ లో ప్రధాన రోడ్డు పొదలు పెరిగి పోయి రాక పోకలకు అవస్థ గా ఉన్నదని ప్లకార్డ్ ప్రదర్శన చేశారు. జేసిబి పంపి శుభ్రం చెయ్యాలని కోరారు. నాలుగోవార్డ్ జనసేన కౌన్సిలర్ వలవల తాతాజీ తమ ఏరియా లోని బయ్యానేరు శివాలయం సమీపంలో ని డంపింగ్ యార్డ్ కు ప్రహరీ శివరాత్రి లోగా పూర్తి చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. కుక్కల బెడద తో ప్రజలు భయ కంపితు లౌ తున్నారని తెలిపారు. చిటికిన అచ్చిరాజు,కరుటూరి రమాదేవి, దొంతు మాధవ్ రావు, మరికొందరు తమ వార్డ్ సమస్యలు ప్రస్థావించారు.

**అన్ని సమస్యలు దశ ల వారీగా పరిష్కరిస్తాం**

**-కమీషనర్ కెవి రమణ**

అన్ని వార్డుల్లో సమస్యలు ఛైర్‌పర్సన్ తో చర్చించి దశలవారీగా సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. వీధి కుక్కల కు మరో సారి ఆపరేషన్లు చేయిస్తా మన్నారు. వీధి లైట్లను రిపేర్ చేయిస్తా మని హామీ ఇచ్చారు. అలాగే డంపింగ్ యార్డ్ సమస్యలు 15రోజుల్లో కొలిక్కి తీసుకొని వస్తామని తెలిపారు. ఫైర్ స్టేషన్ బైపాస్ లింక్ రోడ్డు కు రూ 5లక్షలతో గతం లో గోతులు పుడ్చా మని వర్షం తగ్గాక మళ్ళీ క్వారీ డస్ట్ తో గోతులు సరి జెస్తాం అన్నారు. అది ప్రయివేట్ ల్యాండ్ కాబట్టి రోడ్డు వేయటం సాధ్యం కాదని స్పష్టంచేశారు.ఏ ఈ రాజేష్, సానిటరీ ఇన్‌స్పెక్టర్, డ్వామా సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన మహిళలే శక్తివంతమైన కుటుంబం





**స్వస్తినారి సభలో ఎమ్మెల్యే**

**మాడుగుల, జయజయహే**

ఆరోగ్యవంతమైన మహిళలు ఉన్నచోట శక్తివంతమైన కుటుంబం ఏర్పడుతుందని దేశమంతా ఆ దిశగా ఉండాలని నరేంద్ర మోడీ ఆశయమని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చెప్పారు. సోమవారం మాడుగుల ప్రభుత్వాసుపత్రి ఆవరణలో ప్రధాన వైద్యాధికారి చంద్రశేఖర అధ్యక్షతన జరిగిన స్వస్తినారి ససక్త పరివార్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 2 23 రకాల ఆరోగ్య సమస్యలకు సంబంధించి ఈ కార్యక్రమంలో సేవలు అందించడం జరుగుతుందని చెప్పారు. దేశవ్యాప్తంగా ఆరోగ్య రూపురేఖలు మార్చడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని చెప్పారు ముఖ్యంగా మహిళల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని వారు ఆరోగ్య శక్తివంతంగా తయారు కావాలని తద్వారా కుటుంబాన్ని, దేశాన్ని బలవంతంగా చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆరోగ్య రక్షణ గురించి వివిధ ఆరోగ్య సూత్రాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కార్యక్రమం ఉద్దేశం గురించి వివరించారు. బిజెపి సీనియర్ నాయకుడు పుట్ట గంగయ్య, ఎంపీపీ రాజారాం, మార్కెట్ కమిటీ చైర్మన్ అప్పలరాజు, తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆసుపత్రి కమిటీ సభ్యులతో పాటు కూటమి నాయకులు పెద్ద ఎత్తున మహిళలు హాజరైన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి స్థలదాతల పేర్లతో కూడిన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

# శతకం పట్టు కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ సీఎం రమేష్



**అనకాపల్లి, జయజయహే**

అనకాపల్లి శతకం పట్టు గవరపాలెం లో గల శ్రీ శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ దర్శించుకోవడం జరిగింది. వీరికి ఆలయ పాలకవర్గ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం దేవాలయం కుంకుమ పూజలు నిర్వహించడం జరిగింది మరియు ఆయనను దోస్సాలువతో సత్కరించే అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించి వీరితో పాటు దాడి



రత్నాకర్ అమ్మవారిని దర్శించి అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ సభ్యులు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# పాడేరు ఆసుపత్రి ఆవరణలో "స్వస్థ - నారీ సశక్త్ పరివార్ అభియాన్"





**పాడేరు, జయజయహే**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జి.జి.హెచ్) పాడేరు ఆవరణలో "స్వస్థ - నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యాక్రమంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిభిరాన్ని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఎ ఎస్. దినేష్ కుమార్ ప్రారంభించారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి విశ్వేశ్వర రావు నాయుడు తెలియజేసారు. ఈ ఉచిత మెగా వైద్య శిభిరం ద్వార మహిళలకు రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించడం జరిగిందని, 18 ఏళ్ళ నిండిన యువతులకు, కిశోర బాలికల ఆరోగ్య పరీక్షలు, క్షయవ్యాధి స్క్రీనింగ్, మానసిక వైద్య సేవలు, తల్లి బిడ్డ సేవలు, వయోవృద్ధుల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి చికిత్సలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పాడేరు ఆవరణలో నిర్వహించిన "స్వస్థ - నారీ సశక్త్ పరివార్ అభియాన్" ఉచిత మెగా వైద్య శిభిరంలో మొత్తం 496 మంది రోగులు హాజరవగా వీరిలో స్త్రీలు 305, పురుషులు 191 ఇతరత్రా వ్యాధులకు పరీక్షించి చికిత్సలు అందించడం జరిగిందని అన్నారు. మెరుగైన వైద్యం కొరకు 29 ఉన్నత పరిక్షలకై పంపడం జరిగిందని, 5 మంది రోగులకు శస్త్ర చికిత్సలు జి.జి.హెచ్ పాడేరులో త్వరలో నిర్వహించనున్నట్టు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అరుకు పార్లమెంట్ సభ్యులు గుమ్మా తనూజా రాణి, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ, సహాయ కలెక్టర్ సాహిత్, రాష్ట్ర జానపద కళలు మరియు సృజనాత్మక చైర్మన్ వి. గంగులయ్య, పాడేరు మార్కెట్ యార్డు చైర్మన్ డి. బుజ్జి బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి. విశ్వేశ్వరనాయుడు, డి హేమలత ప్రిన్సిపల్ - వైద్యకళాశాల / సూపరింటెండెంట్ - జి.జి.హెచ్ పాడేరు, డిప్యూటి సుపరింటెండెంట్ టి. నరసింగరావు, మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి, ప్రత్యేక వైద్యాధికారులు, పి.హెచ్.సి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



# వైఎస్ఆర్సిపి పార్టీ నుండి జనసేన పార్టీలోకి చేరికలు

**చోడవరం, జయజయహే**

రావికమతం మండలం కొత్తకోట మేజర్ పంచాయతీలో వైఎస్ఆర్సిపి పార్టీ నుండి పలువురు నాయకులు నియోజకవర్గ ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో సోమవారం చేరారు.ఒకటో వార్డు మెంబర్ సీత శ్రావణి గిరి, ముఖ్య నాయకులు సీత గిరి, సీత సత్తిబాబు, సీత శివ, సీత నగేష్, కిల్లంపల్లి సత్తిబాబు, కిల్లంపల్లి భాను, పొట్నూరు మారుతి, గట్ట రాఘవేంద్రరావు, అలాగే 8 వార్డు మెంబర్ గట్రెడ్డి దివాకర్,నాయకులు సాయినాథ్ , గట్రెడ్డి పెదమ్మలు, గుమ్ముడు ఉష, గట్రెడ్డి రమణమ్మ, గట్రెడ్డి వెంకట సాయి, గట్రెడ్డి దుర్గ 13 వ వార్డ్ నుండి సీనియర్ నాయకులు బలిజ చిరంజీవి, ద్వారపూడి బుజ్జి జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా వారు అందరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించి వారిని ఉద్దేశించి రాజు మాట్లాడుతూ జనసేన పార్టీ రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రజా ప్రయోజనాల కోసం పనిచేస్తుందని పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజల కోసం అనునిత్యం పనిచేస్తున్నామని, జనసేన పార్టీలో పని చేయడం అనేది ఒక గౌరవంగా భావించి పనిచేయాలని, పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ భరోసాగా ఉంటామని తెలియచేసారు. ఒకటవ వార్డుల్లో ప్రతి ఇంటికి వెళ్లి అందరితో మమైకమయ్యి వారి సమస్యలను సావధానంగా విని వాటి పరిష్కారానికి హామీ ఇచ్చిన రాజు కొత్తకోట గ్రామంలో అభివృద్ధి ద్యేయంగా పని చేద్దామని దీనికి అందరూ కలిసి రావాలని అన్నారు. పార్టీలో జాయిన్ అయిన ఒకటవ వార్డు నెంబర్ సీత శ్రావణి గిరి మాట్లాడుతూ తమ వార్డులో గత నాలుగు సంవత్సరాలు నుండి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చెయ్యలేక పోయామని పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఇన్చార్జ్ పీవీఎస్ఎన్ రాజు స్వగ్రామం కొత్తకోటలో వారి నాయకత్వంలో వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు చేసి వార్డు ప్రజల మనల్ని పొందడానికి ప్రయత్నిస్తామని అలాగే జనసేన పార్టీ బలోపేతానికి పనిచేస్తామని అన్నారు. ఎనిమిదవ వార్డు సభ్యులు గట్రెడ్డి దివాకర్ మాట్లాడుతూ యువకులైన తమకు పవన్ కళ్యాణ్ స్ఫూర్తి అని, భవిష్యత్తులో వారి నాయకత్వంలో రాజు నాయకత్వంలో పనిచేసే పార్టీని అత్యంత బలోపేతం చేయడానికి గ్రామంలో రాబోయే ఎన్నికల్లో ఘనవిజయం సాధించి జనసేన పార్టీకి మరింత జవ సత్వాలు ఇవ్వడానికి కష్టపడి యువత అంతా పనిచేస్తామని అన్నారు. 13 వ వార్డు సీనియర్ నాయకులు బలిజ చిరంజీవి మాట్లాడుతూ తన సుదీర్ఘ రాజకీయ అనుభవంలో పవన్ కళ్యాణ్ లాంటి ప్రజానాయకుడిని చూడలేదని వారి నాయకత్వంలో కొత్తకోట గ్రామ అభివృద్ధికి పనిచేసి జనసేన పార్టీ ద్వారా తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైచర్ల నాయుడు, పార్టీ సీనియర్ నాయకులు దాసరి చిన్నబ్బాయి, దాసరి అప్పల రాజమ్మ , చింతల కిషోర్ , కోన రమణ, పాసపు నగేష్, కలం వాసు, ముంజేటి మహేష్, విసారపు రాజనాయుడు, ఆరిశెట్టి రమణ, పేరపు కార్తీక్, దాసరి రాము, కేదారిశెట్టి సతీష్, నక్క హరి, కలం మోహన్, కోట సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# దుర్గాదేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే, ఛైర్మన్లు

**మాడుగుల, జయజయహే**

మాడుగుల బస్టాండ్ ఆవరణలో గల దుర్గాదేవి ఆడిటోరియంలో జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా సోమవారం మూలపూజ సరస్వతి దేవి పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకుడు నున్న శ్రీనివాసచార్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమ పూజలు సరస్వతి హెూమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, చైర్మన్ పిలా గోవింద సత్యనారాయణ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు వారిని సాధనంగా స్వాగతించగా ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు అనంతరం వారిని కమిటీ తరపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పి అప్పలరాజు, ఎంపీపీ రాజారామ్, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు ఎస్ శ్రీనివాసరావు, అధ్యక్షులు ఎస్ వి కొండలరావు, కమిటీ ప్రతినిధులు వెంకటరాజు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## భూలోకమాత అమ్మవారిని దర్శించుకున్న కె.కె రాజు

**విశాఖపట్నం జయజయహే**



విశాఖ ఉత్తర నియజకవర్గం 24వార్డు రేసపువానిపాలెంలో శ్రీశ్రీశ్రీ భూలోక మాత అమ్మవారు ఆలయం వద్ద జరుగుతున్న అమ్మవారు శరన్నవరాత్రి మహో త్సవములలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని భూలోక మాత అమ్మవారిని దర్శించుకున్నారు.ఈకార్యక్రమంలో 24వార్డు కార్పొరేటర్,స్టాండింగ్ కమిటీ మెంబర్ సాడి పద్మారెడ్డి,రేసపువాణిపాలెం గ్రామం అధ్యక్షులు బేరి గురుమూర్తి రెడ్డి,ఉమా మహేశ్వర రెడ్డి,ఉత్తర నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు కర్రి మురళీకృష్ణ రెడ్డి,జగదీశ్, లావణ్య,శ్రీనివాసరెడ్డి, జగన్, రాముడు, ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ శిల్ప బజార్ ప్రారంభం

-ముఖ్య అతిధులు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ

-ఈ నెల 29 నుంచి అక్టోబర్ 06 వరకు చేనేత, హస్తకళ ఉత్పత్తుల ప్రదర్శ అమ్మకం

కాకినాడ, జయజయహే






గ్రామీణం వాకలపూడి శిల్పారామంలో హ్యాండీక్రాఫ్ట్స్, మినిస్ట్రీ అఫ్ టెక్స్‌టైల్స్ గవెర్నమెంట్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గాంధీ బజార్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ ముఖ్యఅతిథిగా హాజరై గాంధీ శిల్ప బజార్ చేనేత, హస్త కళ ఉత్పత్తుల ప్రదర్శనను రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రదర్శన హస్తకళాకారులకు అద్భుతమైన వేదికను కల్పించడమే కాకుండా, ప్రజలకు నాణ్యమైన, కళాత్మక వస్తువులను అందుబాటులోకి తీసుకురావడానికి ఉద్దేశించబడిందన్నరువివిధ ఐటీడీఏల నుండి వచ్చిన హస్తకళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని గొప్ప కళాత్మక విలువ కలిగిన, స్వయంగా చేతులతో చేసిన హ్యాండీక్రాఫ్ట్‌లు, కుట్టు పనులు, కలపతో చేసిన వివిధ కళాఖండాలను ప్రదర్శించారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఈ కళాకారులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వబడిందనీ, వారు తమ ప్రాంతాలకే పరిమితం కాకుండా, తమ ఉత్పత్తులను బయటి ప్రపంచానికి పరిచయం చేయడానికి ఈ ఎగ్జిబిషన్ ఒక గొప్ప అవకాశాన్ని కల్పిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా హస్తకళాకారుల వసతి, సౌకర్యాల గురించి కలెక్టర్ ప్రత్యేకంగా ఆరా తీశారు. వచ్చిన కళాకారులందరికీ మంచి సౌకర్యాలు కల్పించాలని, ప్రజలకు అందుబాటులో మంచి కళాత్మక వస్తువులు కాకినాడలో దొరికేలా చూడాలని అధికారులను కోరారు. ఈ దసరా పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను కాకినాడ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు. ప్రజలందరూ వచ్చి ఈ అద్భుతమైన హస్తకళా ఉత్పత్తులను కొనుగోలు చేసి కళాకారులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. వాకలపూడి శిల్పారామంలో ఈ నెల 29 నుంచి అక్టోబర్ 06 వరకు ఈ చేనేత, హస్తకళ ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ ఈరోజు కాకినాడ జిల్లాలో గాంధీ శిల్ప బజార్‌ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రదర్శన మన హస్తకళాకారుల ప్రతిభకు, శ్రమకు నిదర్శనమని, వారు తమ చేతులతో ఎంతో అందమైన కళాఖండాలను తయారు చేశారన్నారు. ఈ ఉత్పత్తులు నాణ్యతతో పాటు, చాలా సరసమైన ధరలకే అందుబాటులో ఉన్నాయని, ఇది కేవలం ఒక ప్రదర్శన మాత్రమే కాదని మన సంస్కృతిని, సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నమని, ప్రజలందరూ వచ్చి ఈ అద్భుతమైన కళా వస్తువులను కొనుగోలు చేసి, మన కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో హ్యాండీక్రాఫ్ట్ సర్వీస్ సెంటర్ విజయవాడ అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణ లక్ష్మి, ఓఎన్జీసీ రాజమండ్రి సెంటర్ ప్రతినిధి ఆర్ఎస్.రామరావు తదితరులు పాల్గొన్నారు.



# మేరా యువ భారత్ సెలక్షన్ కమిటీ సభ్యునికి ఘన సన్మానం

పాడేరు, జయజయహే

మేరా యువ భారత్ అల్లూరి జిల్లా సెలక్షన్ కమిటీ సభ్యులు గా నియమితులైన మినుముల గోపాల పాత్రుని కి సోమవారం బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద బీజేపీ శ్రేణులు ఘనంగా సన్మానించీ అభినందనలు తెలిపారు, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెనుమాక రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు, దేశానికీ యువతే వెన్న ముఖ అని యువతను ప్రోత్సహించడం లో నరేంద్ర మోదీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు, అందులో భాగంగానే మేరా యువ భారత్ కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ లో అల్లూరి జిల్లా సెలక్షన్ కమిటీ సభ్యునిగా మినుముల గోపాల పాత్రుడిని నియమించడం శుభ సూచకం అన్నారు, జిల్లా పార్టీ తరుపున ప్రత్యేక శుభాకాంక్షలు ఆమె తెలిపారు, పార్టీ కోసం మరింత గా యువత పని చేసి వున్నత బాధ్యతలు చేపట్టాలని ఆమె ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కుడుముల వెంకట రమణ, బీజేపీ ఆత్మ నిర్భర్ భారత్ జిల్లా కన్వీనర్ సల్లా రామకృష్ణ,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి కొందబాబు, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాస పాపిటి రాజు, యువ మోర్చా షోషల్ మీడియా కొందబాబు, ఓబీసీ మోర్చా జిల్లా కన్వీనర్ కెజియా రాణి,మోద స్వరూప, త్రినాద్ తదితరులు పాల్గొన్నారు.





# శుభకార్యాలకు హాజరైన బిజెపి నేత చొక్కాకుల

విశాఖపట్నం, జయజయహే

యలమంచిలి మండలం, కొత్తలి గ్రామం నికి చెందిన మర్రి అప్పలరాజు, అలాగే సబ్బవరం మండలం అంతకాపల్లి రాజు గారి పెండి కీ చెందిన కాళ్లపల్లి నరేష్ నూతన గృహప్రవేశాల కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చొక్కాకుల వెంకటరావు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అంతకాపల్లి ఎంపిటిసి చొక్కాకుల గోవింద రామకృష్ణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# డీఎస్సీ అంటే కూటమి ప్రభుత్వం.. కూటమి ప్రభుత్వం అంటే డీఎస్సీ నియామకాలు

కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు

కాకినాడ, జయజయహే

కాకినాడ డి ఎస్సీ 2025 లో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన కాకినాడ అర్బన్ నియోజకవర్గం చెందిన అభ్యర్థులకు సోమవారం శాసనసభ్యులు వనమడి కొండబాబు స్వగృహం నందు సత్కారం కార్యక్రమం నిర్వహించి సాలువ పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఒక వైసీపీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాబు క్యాలెండర్ ప్రకటిస్తానని చెప్పి నిరుద్యోగ యువతను మోసం చేసిందని, నేడు కూటమి ప్రభుత్వం కాళీ ఉన్న అన్ని పోస్టులను నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయడం జరుగుతుందని, దానిలో భాగంగా డీఎస్సీ 2025 లో 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం జరిగిందని, నేడు ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ అంటే కూటమి ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం అంటే ఉద్యోగ నియోమకాలని యువత విద్యార్థులు చెబుతున్నారని, గత వైసీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా నోటిఫికేషన్ ఇవ్వలేదుని, నేడు కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ 2025 నిర్వహించడానికి సంసిద్ధం చేస్తే వైసీపీ నాయకులు డీఎస్సీ గెలుపుదల చేయడానికి 31 కేసులు కోర్టులో వేయించారని, వాటిని అన్నింటిని అధిగమించి కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ 2025 16,347 ఉపాధ్యాయ పోస్టులను పారదర్శకంగా పరీక్ష నిర్వహించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరిగిందని, డీఎస్సీ పరీక్షా కేంద్రాలను ఇతర రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా, రాష్ట్రాల్లో కూడా పరీక్ష కేంద్రాలను నిర్వహించడం జరిగిందిని, విద్య వైద్యం రెండు కళ్ళుగా కూటము ప్రభుత్వం భావిస్తుందిని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో పెను మార్పులు తీసుకొని వస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కానుకగా టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్, షూస్, అందించి అన్నపూర్ణ శ్రీ డొక్కా సీతమ్మ పేరున మధ్యాహ్నం భోజనం పథకాన్ని కూడా అమలు చేయడం జరుగుతుందని, గత వైసిపి నాయకులు విద్యార్థుల నోటు పుస్తకాల మీద కూడా రాజకీయ నాయకులు ఫోటోలు ముద్రించికొని పబ్లిసిటీ చేసుకున్నారని, నేడు కూటమి ప్రభుత్వం ప్రతి సంవత్సరం %జాబ% నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరుగుతుందిని నేడు కాకినాడ సిటీ నియోజకవర్గానికి సంబంధించి 79 మంది పురుషులు 20, మహిళలు – 59) అభ్యర్థులకు ఉపాధ్యాయ పోస్టులు రావడం జరిగిందని పేర్కొన్నారు. తదితరులు పాల్గొన్నారు.



# సీమకొండ రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేయాలి

మణుగూరు బాబుజీ డిమాండ్

అల్లూరి జిల్లా/పెదబయలు, జయజయహే



: మండలంలోని గుల్లెలి పంచాయితీ లో గల సీమకొండ ప్రధాన రోడ్డు ను మరమ్మతులు చేయాలనీ సోమవారం పరిధిలో ఉన్న గ్రామాల వారుతో నిరసన ద్వారా ప్రభుత్వానికి తెలియజేసారు. గిరిజన విద్యార్థి సంఘం నాయకులు మణుగూరు బాబూజీ. బూడిదే మాధవరావు మాట్లాడుతూ రాకపోకలకు తారాబు (పిట్టలబొర్రా) జలపాతనికి ఈ రహదారి మీదుగా వెళ్తు వస్తున్నారు. 30 కిలోమీటర్లు లోపల గ్రామాల ప్రజలు ప్రతీ రోజు నిత్యం అవసరాలను నిమిత్తం ఇదే మార్గనా రాకపోకలు సాగిస్తున్నారు. అంతే కాదు సీమకొండ రోడ్డు మరమ్మాత్తులకు గురికావడం తో అంబులెన్సు లోపలికి రాక రోగులకు డోలిమోతల తో మోసుకెళ్లే దుస్థితి నేలకొంది అని కొంతమంది పర్యాటకులు రోడ్డును చూసి వెనకకు వెళ్లిపోతున్నారని, అనేక ఇబ్బందులకు గురవుతున్నామని. గ్రామస్తులు వాపోయారు. గత నెలలు ముందుకూడా మరమ్మత్తులు చేయాలనీ పత్రిక రూపంగా, వినతిపత్రాలా రూపంగా ఇవ్వడం జరిగిందని చెప్తున్నారు. అందుకు మా కష్టాలను గుర్తించి జిల్లా అధికారులు చొరవ తీసుకుని మరమ్మత్తులు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఫేస్-2లో మంజూరై ఆగిన పనులు తిరిగి ప్రారంభించండి

-బేస్ లైన్ ట్రైనింగ్ కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలి

-పి.ఎమ్.ఆర్.సి లో ఎకడమిక్ సెల్ ప్రారంభం

-జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్

అరుకు, జయజయహే

ఫేస్–2లో మంజూరై ఆగిన పనులు తిరిగి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ ఇంజనీరింగ్ అధికారులను దిశానిర్దేశం చేశారు. సోమవారం సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో సీఎం హామీ పనులు పై ఏ టి డబ్ల్యూ ఆశ్రమ స్కూల్ రబ్బలగూడ లో సమగ్ర గిరిజన ఇంజనీరింగ్ , పంచాయతీ రాజ్, విద్యాశాఖ ల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫేస్ టూ లో పనులు ఏ ఏ ఇంజనీరింగ్ శాఖకు మంజూరయ్యాయని ఆరా తీశారు. ఫేస్ 1, లో మంజూరైన పనులన్నీ సకాలంలో పూర్తయినందున జిల్లాలో ప్రజలందరూ సంతృప్తి చెందారని అన్నారు. ఫేస్ 2, లో ఆగిపోయిన పనులు ఏ టి డబ్ల్యూ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కలిసి తిరిగి సందర్శించి వాటి స్థితిగతుల పై నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. లేటెస్ట్ ఫోటోస్ తీసుకుని యాప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఫేస్ టూ కి ఇన్పుట్ డేటా షీట్ తయారు చేయాలని సూచించారు. ఫేస్ టూ లో మొదలుకాని పనులకు ప్రతిపాదనలు అక్టోబర్ 10లోగా పంపాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మండల వారీగా ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన టాయిలెట్స్ జాబితాను ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు కలిసి తనిఖీ చేసి తయారు చేయాలని ఆదేశించారు. జాబితాను పగడ్బందీగా తయారు చేయాలని ఆదేశించారు లేదా చర్యలు తప్పవని తెలిపారు. ఎస్ ఎమ్ ఐ పనుల స్థితిగతులపై ఆరా తీశారు. బేస్ లైన్ ట్రైనింగ్ కార్యక్రమానికి (ఎఫ్ ఎల్ ఎన్) టీచర్స్, ఎంఈఓస్, హెచ్ఎంస్ తప్పకుండా హాజరు అవ్వాలని ఆదేశించారు. మాస్టర్ ట్రైన్స్ కి బేస్ లైన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ పూర్తయింది అని తెలిపారు. ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం సమర్థవంతంగా ఈ ట్రైనింగ్ కార్యక్రమం చెయ్యాలని అధికారులు ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ, ఎమ్మార్వో, ఎంపీడీవో ట్రైనింగ్ ప్రోగ్రాం తనిఖీ చేస్తామని అన్నారు. జిల్లాలో రాబోయే కాలంలో కూడా పరీక్షలలో ఎటువంటి అవకతవకలకు చోటు లేకుండా పకడ్బందీగా చేస్తామని తెలిపారు. పాఠశాలల్లో ఎక్కడైతే పూర్ పర్ఫామెన్స్ ఉందో ఆ సంబంధిత టీచర్, హెచ్ఎం, ఏ టి డబ్ల్యూ , ఎంఈఓస్ పై చర్యలు తప్పవని తెలిపారు.ఐటీడీఏ వారీగా పీఎంఆర్సి లో అకాడమిక్ మోనిటరింగ్ సెల్ ప్రారంభిస్తామని అన్నారు. విద్యాశాఖ నుంచి సిబ్బందిని డిప్యూటీ చేసి అకాడమిక్ పెర్ఫార్మెన్స్, లర్నింగ్ అవుట్ కమ్స్, ఎఫ్ ఎల్ ఎన్ ట్రైనింగ్ కార్యక్రమం పై పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ, వెర్చువల్ లో రంపచోడవరం మరియు చింతూరు పిఓ బి. స్మరణ రాజ్, శుభం నొక్వాల్, సమగ్ర శిక్షణ అధికారి స్వామి నాయుడు, డిఈఓ పి.బ్రహ్మాజీ, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ ఈఈ లు, పంచాయతీరాజ్ ఈఈ లు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈలు, 22 మండలాల ఏఈలు, డిఈ లు, 22 మండలాలు ఎంఈఓ లు, ఏటిడబ్ల్యూఓ లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# "ఆన్ గవర్నమెంట్ డ్యూటీ" నేమ్ బోర్డ్‌తో గంజాయి స్మగ్లింగ్

-పక్కా సమాచారం అందుకున్న పోలీసులు

-నిందితులను పట్టుకునేందుకు ఉత్కంఠభరిత ఛేజ్

-కృష్ణపట్నం టోల్‌గేట్ వద్ద తృటిలో తప్పించుకున్న వైనం

-క్రైమ్ థ్రిల్లర్ సినిమాను తలపించిన పోలీసుల చేజింగ్

-160 ప్యాకెట్ల గంజాయి స్వాధీనం

-ఎస్పీ బిందు మాధవ్ పర్యవేక్షణలో ఆపరేషన్

కాకినాడ/ విశాఖపట్నం, జయజయహే :





విశాఖపట్నం – రాజమండ్రి వైపు రోడ్డు మార్గం గుండా, భారీగా గంజాయి అక్రమ రవాణా జరుగుతుందనే సమాచారంతో కాకినాడ జిల్లా పోలీసులు పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపట్టారు. భారీగా గంజాయి తరలిస్తున్న స్మగ్లర్లపై పోలీసులు ఉక్కు పాదం మోపారు.. ఉత్కంఠభరితంగా సాగిన వెంబడింపులో పోలీసులు చివరికి 350 కిలోల గంజాయిను స్వాధీనం చేసుకున్నారు.తెల్లని ఇన్నోవా క్రిస్టా (నంబరు ఆర్ యు 50 యు ఏ 4616) బానెట్‌పై "ఆన్ గవర్నమెంట్ డ్యూటీ" అని రాసి ఉండటం అనుమానం రేపింది. అందులో ముగ్గురు వ్యక్తులు (ఇద్దరు పురుషులు, ఒక మహిళ)తో పాటు కాకి యూనిఫారంలో వ్యక్తి ప్రయాణిస్తుండగా, జొన్నాడ టోల్‌ప్లాజా వద్ద, గంజాయి తరలిస్తున్న ఇన్నోవా వాహనాన్ని ఆపేందుకు స్పెషల్ టీం ప్రయత్నించగా,డ్రైవర్ వేగంగా దూసుకుపోయి టోల్ సిబ్బందిని ఢీకొట్టాడు.తరువాత కృష్ణవరం టోల్‌ప్లాజా వద్ద పోలీసులు కారును అడ్డుకోవడంతో డ్రైవర్ లారిని ఢీకొట్టాడు.ఈ క్రమంలో కారు నుంచి రెండు ప్యాకెట్లు పడిపోవగా, వాటిలో 4.390 కేజీల గంజాయి ఉందని తేలింది.సాంకేతిక పరికరాల సాయంతో వాహనాన్ని ట్రాక్ చేసిన పోలీసులు,పెద్దాపురం మండలం చిన బ్రమ్మదేవం పొలిమేరలో వదిలిపెట్టిన 160 ప్యాకెట్లలో 350 కిలోల గంజాయిను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఆపరేషన్‌ను జిల్లా ఎస్పీ బిందు మాధవ్, పర్యవేక్షణలో, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు ఆధ్వర్యంలో, ఈగల్ టీం సహకారంతో జగ్గంపేట సీఐ వై.ఆర్.కె., కిర్లంపూడి ఎస్ఐ రఘునదరావు సిబ్బందితో కలిసి విజయవంతంగా నిర్వహించారు.ఈ ఘటనలపై కిర్లంపూడి పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 156/2025 ఎన్ డి పి ఎస్ యాక్ట్ కింద, అలాగే భీమునిపట్నం పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 337/2025 బి ఎన్ ఎస్ కింద కేసులు నమోదు చేశారు.పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.



## మెరుగైన కంటి చూపు కోసం
# ఇవి తినాల్సిందే

నేటి ఆధునిక ప్రపంచంలో, మన కంటి ఆరోగ్యాన్ని దెబ్బతీసే డిజిటల్ తెరలు, కృత్రిమ లైటింగ్లతో మనం నిరంతరం కంటిని ఇబ్బందికి గురి చేస్తూనే ఉన్నాము. మన కళ్ళను జాగ్రత్తగా చూసుకోవడం, అవి ఉత్తమంగా పనిచేయడానికి అవసరమైన పోషకాలను అందిస్తున్నట్లు చూసుకోవడం చాలా ముఖ్యం. మన కంటి ఆరోగ్యానికి తోడ్పడటానికి ఉత్తమ మార్గాలలో ఒకటి మన భోజనంలో కొన్ని ఆహారాలను చేర్చడం ద్వారా మెరుగైన కంటి దృష్టి, కంటి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో సహాయపడవచ్చు. క్యారెట్లు, బచ్చలికూర, సాల్మన్, బ్లూబెర్రీలు, బాదం వంటి ఆహారాలను చేర్చడం ద్వారా మీరు మీ కళ్ళకు ఉత్తమంగా పనిచేయడానికి అవసరమైన పోషకాలను అందించవచ్చు. మీ ఆహారం ద్వారా మీ కంటి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం అనేది రాబోయే సంవత్సరాల్లో మీ దృష్టికి మద్దతు ఇవ్వడానికి సరళమైన, ప్రభావవంతమైన మార్గం.

**క్యారెట్లు:**
కంటి ఆరోగ్యం విషయానికి వస్తే.., క్యారెట్లు తరచుగా గుర్తుకు వచ్చే మొదటి ఆహారం. ఈ ప్రసిద్ధ మూల కూరగాయలలో బీటా %-% కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది విటమిన్ %ూ% ని పుష్కలంగా అందిస్తుంది. మంచి దృష్టి కోసం విటమిన్ %ూ% అవసరం. ఎందుకంటే, ఇది రెటీనా సరిగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. క్యారెట్లలో లూటిన్, జియాక్సాంటిన్ అనే రెండు యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి హానికరమైన నీలి కాంతి నుండి కళ్ళను రక్షించడంలో సహాయపడతాయి.

**బచ్చలికూర:**
కంటి ఆరోగ్యం విషయానికి వస్తే బచ్చలికూర మరొక పవర్ హౌస్. ఈ ఆకుపచ్చ ఆకు లూటిన్, జియాక్సాంటిన్ తో నిండి ఉంటుంది. ఇది వయస్సు సంబంధిత మాక్యులర్ డిజెనరేషన్ నుండి కళ్ళను రక్షించడంలో సహాయపడుతుంది. బచ్చలికూరలో విటమిన్ %జ% కూడా ఉంటుంది. ఇది యాంటీఆక్సిడెంట్, ఇది కంటిశుక్లం ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

**బ్లూబెర్రీస్:**
బ్లూబెర్రీస్ యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడి నుండి కళ్ళను రక్షించడంలో సహాయపడతాయి. ఈ రుచికరమైన బెర్రీలలో ఆంథోసైనిన్లు ఉంటాయి. ఇవి రాత్రి దృష్టిని మెరుగుపరచడానికి, కళ్ళను దెబ్బతినకుండా రక్షించడానికి సహాయపడే సమ్మేళనాలు. మీ ఆహారంలో బ్లూబెర్రీస్ ను చేర్చడం వల్ల కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

**బాదం:**
బాదం విటమిన్ %జు% యొక్క గొప్ప మూలం. ఇది యాంటీఆక్సిడెంట్. ఇది వయస్సు సంబంధిత నష్టం నుండి కళ్ళను రక్షించడంలో సహాయపడుతుంది. విటమిన్ %జు% కంటిశుక్లం, మాక్యులర్ డిజెనరేషన్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇవి దృష్టిని ప్రభావితం చేసే రెండు సాధారణ కంటి పరిస్థితులు. మీ ఆహారంలో బాదంపప్పును చేర్చడం మొత్తం కంటి ఆరోగ్యానికి సహాయపడుతుంది.

## పోషకాహార లోపాల సమస్యలకు
# పనస పండుతో చెక్

**పనస పండు అనేది ఒక ఉష్ణమండల పండు. ఇది ప్రత్యేకమైన రుచి ఉండడమే కాకుండా.. అనేక ఆరోగ్య ప్రయోజనాల కారణంగా ప్రజాదరణ పొందుతోంది. తీపి రుచి, వంటలో అనేక ఉపయోగాలకు ప్రసిద్ధి చెందిన పనస పండు మొత్తం ఆరోగ్యం, శ్రేయస్సును మెరుగుపరచడంలో సహాయపడే అవసరమైన పోషకాలతో కూడా నిండి ఉంటుంది. పనస వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఈ రుచికరమైన పండ్లను మీ ఆహారంలో చేర్చడాన్ని ఎందుకు పరిగణించాలో చూద్దాం.**



**పోషకాలు పుష్కలంగా:**
పనస పండు ఒక పోషక శక్తి. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇది విటమిన్ సి యొక్క మంచి మూలం. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి, ఆరోగ్యకరమైన చర్మాన్ని ప్రోత్సహించడానికి సహాయపడుతుంది. పనస పండులో విటమిన్ ఎ, పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్ కూడా ఉంటాయి. ఇవన్నీ సరైన ఆరోగ్యానికి అవసరమైనవి.

**జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది:**
పనస పండు ముఖ్య ఆరోగ్య ప్రయోజనాల్లో ఒకటి జీర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహించే సామర్థ్యం. పనస పండులో అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను నియంత్రించడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి, ఆరోగ్యకరమైన గట్ మైక్రోబయోమ్ ను ప్రోత్సహించడానికి సహాయపడుతుంది. ఈ పండులో సహజ ఎంజైమ్లు కూడా ఉంటాయి. ఇవి జీర్ణక్రియలో సహాయపడతాయి. అలాగే పోషక శోషణను మెరుగుపరుస్తాయి. ఇది మెరుగైన మొత్తం జీర్ణ ఆరోగ్యానికి దారితీస్తుంది.

**గుండె ఆరోగ్యానికి సహాయపడుతుంది:**
పనస అనేది గుండెకు ఆరోగ్యకరమైన పండు. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో సంతృప్త కొవ్వు, కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటాయి. ఇది ఆరోగ్యకరమైన హృదయాన్ని కాపాడుకోవాలనుకునే వారికి అద్భుతమైన ఎంపిక. పనసలోని పొటాషియం కంటెంట్ రక్తపోటును నియంత్రించడానికి, హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కూడా సహాయపడుతుంది.



**బరువు నిర్వహణలో సహాయపడుతుంది:**
బరువు తగ్గడం లేదా బరువు నిర్వహణ ఆహారంలో పనస ఒక గొప్ప అదనంగా ఉంటుంది. ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది మీకు ఎక్కువ కాలం సంతృప్తిగా ఉండటానికి సహాయపడుతుంది. ఈ పండులో సంక్లిష్టమైన కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి. ఇవి స్థిరమైన శక్తి వనరును అందిస్తాయి. ఆరోగ్యకరమైన బరువును కొనసాగించాలని కోరుకునే వారికి ఇది అద్భుతమైన ఎంపిక.

**రోగనిరోధక శక్తిని పెంచుతుంది:**
మీ ఆహారంలో పనస పండ్లను చేర్చడం మీ రోగనిరోధక శక్తిని పెంచడానికి, అనారోగ్య సమస్యల నుండి రక్షించడానికి సహాయపడుతుంది. పనస పండులో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. పనసలోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలో మంటను తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ఇవి రోగనిరోధక ఆరోగ్యానికి మరింత తోడ్పడతాయి.

## రాత్రిపూట పాలలో యాలకులు, పసుపు
# కలుపుకుని తాగితే ఇన్ని లాభాలా?





**పాలలో కాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా తయారు చేయడంలో ఎంతో సహాయం పడుతుంది. అలాగే ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. దీని వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగు పనిచేస్తుంది. చిటికెడు యాలకుల పొడి, పసుపు కలపడం వల్ల ప్రయోజనాలు కలుగుతాయి. అందుకే వీటిని గోల్డెన్ మిల్క్‌గా అభివర్ణిస్తున్నారు.**

ఈ గోల్డెన్ మిల్క్‌తో ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు తీవ్రమైన ఒత్తిడిని తగ్గిస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. దీంతో పాటు పసుపు కలుపుకోవడం వల్ల ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు శరీరానికి విశ్రాంతి అందజేస్తాయి. అంతేకాకుండా జలుబు దగ్గు వంటి సాధారణ సమస్యలను నుంచి ఉపశమనం కలుగుతుంది.

కఫంతో బాధపడేవారు ఈ యాలకుల పాలను తాగడం వల్ల సమస్య నుంచి విముక్తి పొందవచ్చు. అలాగే కీళ్ళనొప్పులు, కండరాల సమస్యలతో బాధపడే వారు కూడా ఈ పాలు తీసుకోవడం వల్ల ఎన్నో ఉపయోగలు ఉన్నాయి. గ్యాస్, ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలతో బాధపడే వారికి పసుపు, యాలకులతో చేసిన పాలు తాగడం వల్ల ఈ సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది.

ఏలకులు, పసుపు రెండూ నిద్రను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఏలకులు ఒత్తిడిని తగ్గించే యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. అయితే పసుపులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీరానికి విశ్రాంతినిస్తాయి. పాలలో యాలకులు తీసుకోవడం వల్ల జలుబు, దగ్గు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

ఛాతీలో పేరుకుపోయిన కఫాన్ని తొలగించడంలో కూడా ఏలకులు ఉపయోగపడతాయి. పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి కీళ్ల, కండరాల నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. ఏలకులు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అజీర్ణాన్ని నివారిస్తుంది.

# డ్రెస్సింగ్ రూమ్‌లోనే అసలైన ట్రోఫీలు

## దాంతోనే ఆసియా కప్ ట్రోఫీని స్వీకరించలేదు.. టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్

డ్రెస్సింగ్ రూమ్‌లోనే తమ అసలైన ట్రోఫీలు ఉన్నాయని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. దాంతోనే ఆసియా కప్ 2025 ట్రోఫీని స్వీకరించలేదని చెప్పాడు. ఇది అప్పటికప్పుడు మైదానంలో తీసుకున్న నిర్ణయమని, తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. ఆసియా కప్ 2025 టోర్నీలో టీమిండియా విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. 41 ఏళ్ల ఆసియా కప్ టోర్నీ చరిత్రలోనే పాకిస్థాన్‌తో తొలిసారి ఫైనల్ జరగ్గా టీమిండియా 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది.ఒకే ఎడిషన్‌లో పాకిస్థాన్‌ను మూడు సార్లు ఓడించి ఛాంపియన్‌గా నిలిచింది. ఓటమెరుగని జట్టుగా 9వ ఆసియా కప్ టైటిల్‌ను టీమిండియా ముద్దాడింది. మ్యాచ్ అనంతరం ట్రోఫి ప్రెజెంటేషన్, మెడల్స్ స్వీకరించే కార్యక్రమం దాదాపు గంటరన్న ఆలస్యంగా ప్రారంభమైంది. చివరికి టైటిల్‌తో పాటు మెడల్స్ స్వీకరించేందుకు భారత ఆటగాళ్లు నిరాకరించారు.పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ఛైర్మన్ మోహ్‌సిన్ నఖ్వీ ఆసియా క్రికెట్ కౌన్సిల్(ఏసీసీ) అధ్యక్షుడిగా ఉండటంతో భారత్ ఈ నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్‌కు చెందిన అధికారుల చేతుల మీదుగా టైటిల్ స్వీకరించలేమని భారత్ స్పష్టం చేసింది. దాంతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్స్, రన్నరప్ మెడల్స్ ప్రధానంతో ట్రోఫీ ప్రెజెంటేషన్ కార్యక్రమం ముగిసింది. దాంతో సూర్యకుమార్ యాదవ్ బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడలేదు. విజయానంతరం అభిషేక్ శర్మతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ట్రోఫీ నిరాకరించడానికి గల కారణాన్ని వెల్లడించాడు. అంతేకాకుండా తన మ్యాచ్ ఫీజును భారత ఆర్మీ కోసం ఇవ్వాలని నిర్ణయించుకున్నానని తెలిపాడు. 'నేను క్రికెట్ ఆడటం మొదలుపెట్టినప్పటి నుంచి ఛాంపియన్‌గా నిలిచిన




జట్టు ట్రోఫీని అందుకోకపోవడం చూడలేదు. నాకు తెలిసి ఇదే తొలిసారి అనుకుంటున్నా. చాలా కష్టపడి మేం ఈ విజయాన్ని సాధించాం. అయితే మా అసలైన ట్రోఫీలో డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్నాయి. జట్టులోని సహచర 14 మంది క్రికెటర్లు, సహాయక సిబ్బందే నా అసలైన ట్రోఫీలు. మేం విజేతలుగా నిలిచిన తర్వాత సంబరాలు చేసుకునేందుకు మేం దాదాపు గంటన్నరపాటు వేచి చూశాం.ఛాంపియన్ ట్రోఫీ బ్యానర్ తీసుకురావడం వల్లే ఆలస్యమైంది. నఖ్వీ నుంచి ట్రోఫీ తీసుకోకూడదని మాకు ఎవరి నుంచీ ఆదేశాలు రాలేదు. మేం మైదానంలోనే ఇలాంటి నిర్ణయం తీసుకున్నాం. ఆసియా కప్‌లో నాకు వచ్చిన మ్యాచ్ ఫీజును భారత ఆర్మీ కోసం ఇవ్వాలని నిర్ణయించుకున్నా.'అని అని సూర్యకుమార్ యాదవ్ వెల్లడించాడు. టీ20ల్లో భారత్ ఆటగాళ్లకు బీసీసీఐ రూ. 3 లక్షల చొప్పున మ్యాచ్ ఫీజు అందిస్తుంది.అయితే ఆసియా కప్ 2025లో మాత్రం రూ.4 లక్షలు చెల్లించినట్లు తెలుస్తోంది. ఈ లెక్కన రూ. 28 లక్షల రూపాయలను సూర్య.. భారత ఆర్మీకి విరాళంగా అందించనున్నాడు. ఏఐతో రూపొందించిన ట్రోఫీ ఫొటోను సూర్యకుమార్ యాదవ్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేశాడు.. 'మ్యాచ్ ముగిసాక కేవలం ఛాంపియన్స్ గుర్తుంటారు. ట్రోఫీ ఫొటో కాదు'అని సూర్య పేర్కొన్నాడు.




## బీసీసీఐ కొత్త ప్రెసిడెంట్‌గా

# మిథున్ మన్హాస్

భారత క్రికెట్ కంట్రోల్ బోర్డుఅధ్యక్షుడిగా.. ఢిల్లీ మాజీ కెప్టెన్, డొమెస్టిక్ క్రికెట్ గ్రేట్ మిథున్ మన్హాస్ నియమితులయ్యాడు. ముంబైలోని కార్యాలయంలో జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో.. మిథున్ మన్హాస్‌ను ఏకగ్రీవంగా ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా రాజీవ్ శుక్లా, కార్యదర్శిగా దేవజిత్ సైకియా, సంయుక్త కార్యదర్శిగా ప్రభ్‌తేజ్ సింగ్ భాటియా, కోశాధికారిగా రఘురామ్ భట్ ఎన్నికైనట్లు వెల్లడించాయి. ఒక్కటే నామినేషన్ దాఖలు కావడంతో 45 ఏళ్ల మిథున్ మన్హాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఇటీవల 70వ వసంతంలోకి అడుగుపెట్టడంతో రోజర్ బిన్నీ.. బీసీసీఐ అధ్యక్ష పదవికి ఆగస్టులో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో మిథున్ మన్హాస్ బీసీసీఐ అధ్యక్షుడిగా పని చేయనున్నాడు.1979 అక్టోబర్ 12న జమ్మూ కశ్మీర్‌లో జన్మించారు మిథున్ మన్హాస్.. టీమ్‌ఇండియా తరుపున అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అయినప్పటికి దేశవాళీ క్రికెట్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. సుదీర్ఘ దేశవాళీ కెరీర్‌లో 157 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లు, 130 లిస్ట్-ఎ మ్యాచ్‌లతో పాటు 55 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన అనుభవం మన్హాస్‌కు ఉంది. మన్హాస్ ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో 1714 పరుగులు సాధించాడు, వాటిలో 27 సెంచరీలు ఉన్నాయి, వీటిలో 4126 పరుగులు ఉన్నాయి.అయితే భారత్ జట్టు తరపున ఒక్క మ్యాచ్ కూడా ఆడని మిథున్ మన్హాస్‌కి.. ఢిల్లీ క్రికెట్ వర్గాల్లో తెలివైన, చాకచక్యంగా వ్యవహరించే వ్యక్తిగా పేరుంది. క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాక మిథున్ జమ్మూ కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌ను చక్కదిద్దేందుకు పరిపాలనా బాధ్యతలు చేపట్టాడు. ఇక మన్హాస్‌కు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ తన ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు.

## రౌఫ్‌పై ఆ దేశ మాజీ క్రికెటర్

# వసీమ్ అక్రమ్ విమర్శలు




పాకిస్థాన్ పేసర్ హరిస్ రౌఫ్‌పై ఆ దేశ మాజీ క్రికెటర్ వసీమ్ అక్రమ్ విమర్శలు గుప్పించాడు. అతని కారణంగానే ఆసియా కప్ ఫైనల్లో పాకిస్థాన్ ఓటమిపాలైందని చెప్పాడు. అతను కాస్త కట్టడిగా బౌలింగ్ చేసుంటే భారత్‌పై పాకిస్థాన్ గెలిచేదని అభిప్రాయపడ్డాడు. ఆదివారం జరిగిన ఆసియా కప్ 2025 ఫైనల్లో టీమిండియా 5 వికెట్ల తేడాతో పాకిస్థాన్ ఓడించిన సంగతి తెలిసిందే. ఒకే ఎడిషన్‌లో పాకిస్థాన్‌ను మూడు సార్లు ఓడించి టీమిండియా ఛాంపియన్‌గా నిలిచింది. ఓటమెరుగని జట్టుగా 9వసారి ఆసియా కప్ విజేతగా నిలిచింది.ఈ మ్యాచ్‌లో హరిస్ రౌఫ్ 3.4 ఓవర్లు బౌలింగ్ చేసి 50 పరుగులు సమర్పించుకున్నాడు. కనీసం ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. మిగతా బౌలర్లంతా కలిపి 100 పరుగులిస్తే.. అతనొక్కడే 50 రన్స్ ఇచ్చుకున్నాడు. అతని వైఫల్యమే పాకిస్థాన్ కొంపముంచింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన వసీమ్ అక్రమ్.. హరిస్ రౌఫ్‌కు పలు ఘాటైన సూచనలు చేశాడు. రెడ్ బాల్ క్రికెట్ ఆడాలని, లేకుంటే ఆట నుంచి తప్పుకోవాలని హితవు పలికాడు. దురదృష్టవశాత్తూ హరిస్ రౌఫ్ బౌలర్‌గా రన్‌మెషీన్ అయ్యాడు. ముఖ్యంగా భారత్‌తో మ్యాచ్ అనగానే ధారళంగా పరుగులు ఇచ్చుకుంటున్నాడు. నేను ఒక్కడినే అతన్ని విమర్శించడం లేదు. దేశం మొత్తం అతన్ని తిట్టని తిట్లు తిడుతోంది. అతను టెస్ట్ ఫార్మాట్ ఆడటం లేదు. ఆటలోనూ మెరుగవ్వడం లేదు. కనీసం నాలుగు, ఐదు ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లైనా ఆడాలి. రెడ్ బాల్ క్రికెట్ ఆడనప్పుడూ జట్టులో కొనసాగకూడదు. పీసీబీ కూడా ఈ విషయంలో కఠినంగా ఉండాలి. రెడ్ బాల్ క్రికెట్ ఆడని ఆటగాళ్లను జట్టు నుంచి తీసేయాలి.'అని వసీమ్ అక్రమ్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. అతని వ్యాఖ్యలతో పాకిస్థాన్ మాజీ క్రికెటర్ వకార్ యూనిస్ సైతం ఏకీభవించాడు. సల్మాన్ అలీ అఘా కెప్టెన్సీ కూడా సరిగా లేదని వసీమ్ అక్రమ్ చురకలంటించాడు. అతని అనాలోచిత నిర్ణయాలు కూడా ఓటమికి కారణమయ్యాయని చెప్పాడు.హరిస్ రౌఫ్ 15వ ఓవర్‌లో 17 పరుగులు ఇచ్చుకోవడం ఫైనల్ మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. 18వ ఓవర్‌లో 13 పరుగులు ఇచ్చిన రౌఫ్.. ఆఖరి ఓవర్‌లో4 బంతుల్లో 12 పరుగులు ఇచ్చుకున్నాడు. 2022 టీ20 ప్రపంచకప్‌లోనూ హరిస్ రౌఫ్ బౌలింగ్‌లోనే కోహ్లీ సిక్స్‌లు బాది చిరస్మరణీయ విజయాన్నందించాడు. అతని బౌలింగ్‌లో కోహ్లీ కొట్టిన సిక్స్‌లు ఆ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచాయి. ఇప్పటి వరకు భారత్‌పై ఆడిన ఏడు టీ20ల్లో హరిస్ రౌఫ్ 8.66 ఎకానమీ, 25.66 సగటుతో 231 పరుగులు సమర్పించుకున్నాడు. హరిస్ రౌఫ్‌పై భారత అభిమానులు కూడా విమర్శలు గుప్పిస్తున్నారు. 'ఆట తక్కువ.. ఎక్స్‌ట్రా ఎక్కువ'అని కామెంట్ చేస్తున్నారు.




## ఆసియా కప్ ట్రోఫీతో

# పారిపోయిన పాకిస్థాన్ మంత్రి

పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో ఆసియా కప్ ఆడిన భారతదేశం, ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు, పాకిస్తాన్ అంతర్గత మంత్రి కూడా అయిన మొహ్సిన్ నఖ్వీ నుంచి ట్రోఫీని తీసుకోవడానికి నిరాకరించింది. భారత వైమానిక జెట్లను కాల్చివేసినట్లు తన దేశం చేసిన వాదనను ప్రస్తావిస్తూ, ఇటీవల ఆయన రెచ్చగొట్టే ట్వీట్ కూడా చేశారు. అంతేకాకుండా ఉగ్రవాద భావజాలంతో భారతీయ పౌరులను పొట్టన పెట్టుకున్న పాకిస్థాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పడానికి వారితో కరచాలనం, ట్రోఫీ అందుకోవడానికి నిరాకరించింది. ఏ ఇతర అధికారి నుంచైనా ట్రోఫీని స్వీకరించడానికి మెన్ ఇన్ బ్లూ సిద్ధంగా ఉందని స్పష్టంగా చెప్పింది. కానీ నఖ్వీ మాత్రం స్పందించలేదు. దీని ఫలితంగా విజేత జట్టుకు కప్ ఇవ్వలేదు. పాకిస్తాన్ తన కపట బుద్ధి చూపించుకున్నా సరే భారత జట్టు వేడుకలకు వెనుకాడలేదు. 'ఊహాత్మక ట్రోఫీ'తో సెలబ్రేషన్స్ చేసుకుంది. ఆన్‌లైన్ ఎమోజీలను వాడుకొని అభిమానులకు ఆనందాన్ని పంచింది. 2024 ఐసీసీ టీ20 ప్రపంచ కప్ విజయాన్ని రోహిత్ శర్మ ఆసక్తికరంగా జరుపుకున్నాడు, 2022లో ఫిఫా ప్రపంచ కప్ గెలిచిన తర్వాత లియోనెల్ మెస్సీ ట్రోఫీ వాక్‌ను గుర్తుకు తెచ్చింది. ఆసియా కప్ గెలిచిన తర్వాత సూర్యకుమార్ యాదవ్ ఆ సెలబ్రేషన్ శైలిని అనుకరించాడు. పాకిస్తాన్ మంత్రి కప్ ఇవ్వకుండా వెళ్లిపోయినా ఊహాత్మక కప్‌తో ఆ వాక్‌ను గుర్తు చేశాడు. చేతిలో ట్రోఫీ లేకపోవడం విజేత జట్టు మానసిక స్థితిని దెబ్బతీసినట్లు కనిపించడం లేదు. అన్నింటికంటే, ఒక ప్రధాన పోటీ ఫైనల్‌లో ఒకరి ప్రధాన ప్రత్యర్థిపై ఉత్కంఠభరితమైన విజయం తర్వాత ఇలాంటిది చాలా చిన్నది అయిపోతుందని. అదే టీమిండియా ఆటగాళ్లలో కూడా కనిపించాం. చిరకాల ప్రత్యర్థినిపై ఉత్కంట పోరులో గెలిచిన ఆత్మవిశ్వాసం, ఆనందం వారిలో కనిపించింది. కప్ చేతులో లేదనే భావన ఏ మాత్రం లేదు. ప్రజెంటేషన్ వేదికపై ఇలా చేసిన టీమిండియా ఆటగాళ్లు తర్వాత సోషల్ మీడియాలో కూడా ఎమోజీలతో సెలబ్రేషన్స్‌చేసుకున్నారు. హార్దిక్ పాండ్యా తన టీ20 వరల్డ్‌కప్‌లో ఇచ్చిన స్టిల్‌ను మరోసారి ఇచ్చి దాని పక్కనే కప్ ఎమోజీ పోస్టు చేశాడు. ఆ ఫొటోను తన ఇన్‌స్టాలో పోస్టు చేశాడు. మిత్రులు అభిషేశర్మ, శుభ్‌మన్ గిల్ కూడా ఎమోజీ కప్‌తో సెలబ్రేషన్స్‌చేసుకున్నారు. ఫొటోను ఇన్‌స్టాలో పోస్టు చేశారు. దానికి విన్నర్ అని క్యాప్షన్ పెట్టారు.ఆసియా కప్ ఫైనల్‌లో హాఫ్ సెంచరీతో చెలరేగి ఇండియాకు విజయాన్నే కాదు ట్రోఫీని అందించిన తిలక్ వర్మ కూడా సూర్యకుమార్‌తో కలిసి ఎమోజీకప్‌తో ఫోజులు ఇచ్చారు. సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 2025 ఆసియా కప్‌లో పాకిస్తాన్‌పై భారతదేశం వరుసగా మూడవ విజయం సాధించింది. ఒకటి ఫైనల్‌లో అయింతే రెండు టోర్నమెంట్ గ్రూప్, మరొకటి సూపర్ 4 దశల్లో వచ్చాయి. మెన్ ఇన్ బ్లూ మూడు మ్యాచ్‌లను ఛేజింగ్‌లో గెలిచింది.




## అత్యంత ఒడిదుడుకులతో సాగిన

# తిలక్ వర్మ కెరీర్

నంబూరి ఠాకూర్ తిలక్ వర్మ.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మారుమోగుతున్న పేరు. పహల్గాం ఉగ్రదాడిలో భారతీయ వనితల తిలకాన్ని పాక్ ఉగ్రమూక తుడిచేస్తే..ఆసియా కప్ 2025 టోర్నీ ఫైనల్లో అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శనతో ఈ తెలుగు తేజం భారత్‌కు విజయ తిలకాన్ని దిద్దాడు. అయితే ఈ మ్యాచ్ తర్వాత సోషల్ మీడియా వేదికగా ఓ మాట బాగా వైరల్ అయ్యింది.పాకిస్థాన్ జట్టు అభిషేక్ శర్మ కోసం బాగా ప్రిపేర్ అయ్యి ఔట్ చేస్తే.. ఔటాఫ్ సిలబస్‌లా తిలక్ వర్మ దూసుకొచ్చి విజయాన్ని అందించాడు. పాక్ మాజీ క్రికెటర్లు సైతం అభిషేక్ శర్మను ఔట్ చేస్తే మ్యాచ్ గెలిచినట్లేనని పాక్ ఆటగాళ్లకు నూరిపోసారు. అలానే అభిషేక్ శర్మను ఔట్ చేసిన అనంతరం పాకిస్థాన్ సంబరాలు చేసుకుంది. కానీ తిలక్ వర్మ మాత్రం చివరి వరకు నిలబడి.. పాక్ ఆశలను గల్లంతు చేశాడు.హైదరాబాద్‌కు చెందిన తిలక్ వర్మ దేశవాళీ క్రికెట్‌లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. ఐపీఎల్‌లో గత నాలుగు సీజన్లుగా ముంబై ఇండియన్స్ జట్టుకు ఆడుతున్నాడు. ఈ ఏడాదే ఇంగ్లండ్ కౌంటీల్లోకి అడుగుపెట్టాడు. హాంప్‌షైర్ తరపున బరిలోకి దిగాడు. 2023లో అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేశాడు. అయితే అందరి క్రికెటర్లలానే అతని క్రికెట్ జర్నీ కూడా అంత సాఫీగా ఏమీ సాగలేదు. ఒక లోయర్ మిడిల్ క్లాస్ కుటుంబంలో పుట్టిన తిలక్ వర్మ కెరీర్ అత్యంత ఒడిదుడుకులతో సాగింది.నంబూరి నాగరాజు, గాయత్రి దేవి దంపతులకు ఇద్దరు కుమారులు. అందులో చిన్నవాడే తిలక్ వర్మ. నాగరాజు ఒక సాధారణ ఎలక్ట్రీషియన్. తన కుటుంబ పోషణ కోసం ఎంతో కష్టపడ్డాడు. తిలక్ వర్మకు చిన్నతనం నుంచే క్రికెట్ అంటే ఇష్టం. అందరి కుర్రాళ్లలానే సరదాగా క్రికెట్ ఆడేవాడు. అయితే తన 11వ ఏట టెన్నిస్ బాల్ క్రికెట్ ఆడుతున్న తిలక్ వర్మను సలామ్ బయాష్ అనే క్రికెట్ కోచ్ చూశాడు. 11 ఏళ్ల వయసులోనే అద్భుతంగా ఆడుతున్న తిలక్ వర్మను చూసి ఫిదా అయ్యాడు. అతని ప్రతిభను గుర్తించిన సలామ్ బయాష్ క్రికెటర్‌గా మంచి కెరీర్ ఉంటుందని తండ్రి నంబూరి నాగరాజుకు చెప్పాడు. కానీ తిలక్ వర్మ కోచింగ్ కోసం ఖర్చు చేసే స్థోమత తనకు లేదని ఆయన అన్నాడు. అయితే కోచ్ సలామ్ బయాష్.. ఆ ఖర్చులన్నీ తానే భరిస్తానని చెప్పి నాగరాజును ఒప్పించాడు.సలామ్ కోచ్‌గా పని చేస్తున్న లీగాలా క్రికెట్ అకాడమీలో తిలక్ వర్మను తన సొంత ఖర్చుతో చేర్పించాడు. అంతే కాకుండా తిలక్‌కు అవసరమైన కిట్, ఇతర సామాగ్రితో పాటు రవాణ ఖర్చులను కూడా సలామ్ భరించాడు. తిలక్ వర్మ 11వ ఏట నుంచి సలామ్ బయాష్ అన్నీ తానై చూసుకున్నాడు. తిలక్‌కు ఒక మెంటార్‌లా వ్యవహరించి.. ఒక మంచి బ్యాటర్‌గా తీర్చిదిద్దాడు. కొడుకు బాగా ఆడుతున్నాడనే విషయాన్ని గ్రహించిన నాగరాజు.. అతని కోచింగ్ కోసం మరింత కష్టపడ్డాడు. కొడుకు కావాల్సిన ఇతర అవసరాలను చూసుకున్నాడు. వారిద్దరి నమ్మకాన్ని నిలబెట్టుకున్న తిలక్ వర్మ ఏజ్ క్రికెట్‌లో సత్తా చాటి హైదరాబాద్ రంజీ జట్టులోకి ఎంట్రీ ఇచ్చాడు.తిలక్ ప్రతిభను గుర్తించిన ముంబై ఇండియన్స్ అతన్ని వేలంలో కొనుగోలు చేసింది. అప్పటి నుంచి తిలక్ వర్మ వెనుదిరిగి చూసుకోలేదు. ముంబై జట్టు కారణంగా ఆర్థిక సమస్యలు తొలిగిపోయాయి. ఐపీఎల్‌లో తిలక్ సత్తా చాటడంతో టీమిండియా పిలుపు కూడా దక్కింది. పొట్టి ఫార్మాట్‌లో తనదైన శైలిలో చెలరేగిన తిలక్.. జట్టులో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. పాకిస్థాన్‌తో ఫైనల్లో తీవ్ర ఒత్తిడిలో బ్యాటింగ్ చేసి చిరస్మరణీయ విజయాన్నందించాడు. ఈ ఇన్నింగ్స్‌తో తిలక్ వర్మ ఇతర ఫార్మాట్లలోకి కూడా ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. కోచ్ సలామ్ బయాష్ కారణంగా తిలక్ వర్మ ఈ రోజు సూపర్ స్టార్‌గా నిలబడ్డాడు.

# అప్రమత్తంగా వ్యవహరించిన మదుపరులు.. నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!

బెంచ్‌మార్క్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. ఈ వారం చివరలో ఆర్‌బీఐ మనీమానిటరీ పాలసీ కమిటీ నిర్ణయాలను ప్రకటించనున్నది. అయితే, వడ్డీ రేట్లపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. అయితే, దీనికి ముందు విదేశీ పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ఉ పసంహరించుకుంటున్నారు. ఈ క్రమంలో మార్కెట్లు స్వల్పంగా అస్థిరతకు గురయ్యారు. యూఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి ఏడు పైసలు తగ్గి ఆల్‌టైమ్ కనిష్ట స్థాయి 88.79 వద్ద ముగిసింది. ఈ క్రమంలో సెన్సెక్స్ 60 పాయింట్లకుపైగా పతనమైంది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ ఉదయం 80,588.77 లాభాల్లో మొదలైంది.

మధ్యాహ్నం ఒక్కసారిగా మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. చివరి సెషన్‌లో మార్కెట్లు కోలుకోవడంతో నష్టాలు తగ్గాయి. ఇంట్రాడేలో 80,851.38 పాయింట్ల గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,248.84



పాయింట్ల కనిష్టానికి చేరింది. చివరకు 61.52 పాయింట్ల నష్టంతో 80,364.94 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 19.80 పాయింట్లు తగ్గి 24,634.90 వద్దకు ముగిసింది. విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాల కారణంగా నిఫ్టీ వరుసగా ఏడు ట్రేడింగ్ సెషన్లలో 3శాతానికి పైగా పడిపోయింది. సెన్సెక్స్‌లో మారుతి, యాక్సిస్ బ్యాంక్, ఎల్‌ఎఅండ్‌టీ, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్, హిందూస్తాన్ యూనిలీవర్ నష్టపోయాయి. టైటాన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎటర్నల్, ట్రెంట్ లాభాలను ఆర్జించాయి. ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, ఎనర్జీ, రియాలిటీ రంగాల్లో ఒక్కొక్కటి ఒకశాతం పెరిగాయి, మీడియా ఇండెక్స్ దాదాపు ఒకశాతం తగ్గింది.జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ పరిశోధనా విభాగాధిపతి వినోద్ నాయర్ మాట్లాడుతూ.. దేశీయ మార్కెట్ ఎలాంటి స్థిరత్వం లేకుండా అస్థిరంగా ముగిసిందని పేర్కొన్నారు.

# గేమింగ్ యాప్స్‌పై సినీప్రముఖులను విచారించనున్న ఈడీ

ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈడీ దూకుడు ప్రదర్శిస్తోంది. కురాకో దేశంలో నమోదైన వివాదాస్పద ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ వన్ ఎక్స్‌బెట్ ప్రమోషన్లకు సంబంధించి, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పలు కోట్ల రూపాయల విలువైన ఆస్తులను అటాచ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నది. పీఎంఎల్ఏ చట్టం కింద ఈ చర్యలు చేపట్టబోతున్నట్టు సమాచారం. ఈ కేసులో బాలీవుడ్ సెలబ్రిటీలు, మాజీ క్రికెటర్లు, సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు , పలువురు ప్రముఖుల పేర్లు ఈడీ రాడార్‌లో ఉన్నాయని తెలుస్తోంది. ప్రమోషన్ల ద్వారా వచ్చిన భారీ మొత్తాన్ని చాలామంది విలాసవంతమైన ఆస్తుల కొనుగోలు కోసం వాడుకున్నారని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఈడీ, వాటిని క్రిమినల్ ఇన్‌కమ్‌గా పరిగణిస్తూ, ఆస్తులపై తాత్కాలికంగా అటాచ్‌మెంట్ ఉత్తర్వులు జారీ చేసే దిశగా పకడ్బందీగా పని చేస్తోంది. ఈడీ దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం, ఈ సెలబ్రిటీలకు భారతదేశంతో పాటు యూఏఈ వంటి విదేశాల్లో కూడ స్థిరాస్తులు ఉన్నట్లు గుర్తించారు. ప్రస్తుతం ఈ ఆస్తులపై పూర్తి నివేదిక సిద్ధం చేస్తూ, వాటిని తాత్కాలికంగా అటాచ్ చేయడానికి అవసరమైన ఆమోదం కోసం అథారిటీకి ఆర్డర్ పంపించనున్నట్లు సమాచారం. ఆమోదం లభించిన తర్వాత ప్రత్యేక కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేసి, కోర్టు అనుమతి పొందిన తర్వాత ఆస్తులను శాశ్వతంగా జప్తు చేసే అవకాశముంది. ఈడీ ప్రశ్నించిన సెలబ్రిటీల జాబితాలో పలువురు ప్రముఖులు ఉన్నారు. వీరిలో మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, సురేష్ రైనా, రాబిన్ ఊతప్ప, శిఖర్ ధావన్, నటుడు సోను సూద్,బెంగాలీ నటుడు అంకుష్ హజ్రా,తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మిమి చక్రవర్తి,అలాగే ఉర్వశి రౌతేలా ఉన్నారు. అయితే భారత ప్రభుత్వం ఇటీవల ఆన్‌లైన్ గేమింగ్‌ను నిషేధిస్తూ కొత్త చట్టాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. కానీ, నిషేధానికి ముందు దాదాపు 22 కోట్ల మంది భారతీయులు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు కనెక్ట్ అయ్యారని అంచనా.







## టీమిండియాకు చిరంజీవి, పవన్ శుభాకాంక్షలు



ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత క్రికెట్ జట్టు పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించి, చారిత్రక మైలురాయిని చేరుకుంది. ఈ అద్భుత విజయంతో దేశవ్యాప్తంగా సంబరాలు అంబరాన్నంటాయి. భారత జట్టు ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి, నైపుణ్యం పై ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. యువ ఆటగాడు తిలక్ వర్మ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడడంతో అతనిపై కూడా ప్రశంసల వర్షం కురుస్తుంది. తాజాగా మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియాలో.. ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమిండియా చూపించిన ప్రదర్శన అద్భుతం. టీమ్ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి, నైపుణ్యం, సంయమనం మెచ్చుకోవల్సిందే. ప్రత్యేకంగా తిలక్ వర్మకు అభినందనలు. ప్రతి భారతీయుడికి ఇది గర్వకారణం" అని తెలిపారు. టాలీవుడ్ హీరో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా భారత జట్టు సభ్యులపై ప్రశంసలు కురిపిస్తూ పోస్ట్ పెట్టారు. టీమ్ ఇండియా మరోసారి తమ సత్తా చూపించింది. తొమ్మిదోసారి ఆసియా కప్ టైటిల్ కైవసం చేసుకుంది. జట్టు సమష్టికృషితోనే ఈ చారిత్రక విజయం సాధ్యమయ్యింది అని అన్నారు. ఇది మన భారతదేశానికి ముందస్తు దసరా కనుక. దీన్ని దేశమంతా సెలబ్రేట్ చేసుకుంటుంది అని పవన్ కళ్యాణ్ పోస్ట్ చేయగా, ఇది కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తమిళ, మలయాళ సినీ తారలు కూడా భారత జట్టును అభినందించారు. మలయాళ సూపర్ స్టార్లు మమ్ముట్టి, మోహన్ లాల్, తదితరులు భారత జట్టు విజయాన్ని మెచ్చుకున్నారు. మమ్ముట్టి మాట్లాడుతూ, "టీమిండియా కేవలం ఆసియా కప్ గెలవడమే కాకుండా, అన్ని మ్యాచ్‌లలో పకడ్బందీగా ఆధిపత్యం చూపించింది. ఇది వారి అసాధారణ సామర్థ్యాన్ని నిరూపిస్తుంది" అని పేర్కొన్నారు.యువ నటుడు నిఖిల్ సిద్ధార్థ్ కూడా తన ఆనందాన్ని ట్విట్టర్‌లో పంచుకున్నారు. ఈ విజయం భారత క్రికెట్‌కి గర్వకారణం. తిలక్ వర్మ మంచి ఆటగాడు, అతని ప్రదర్శన చాలా అద్భుతంగా ఉంది అంటూ అభినందనలు తెలిపారు.



## మనల్ని మనం ప్రేమించడమే నిజమైన ప్రేమ: సమంత

టాలీవుడ్ స్టార్ నటి సమంత మళ్లీ తన వ్యక్తిగత జీవితం, ఆలోచనలు గురించి ఓపెన్‌గా మాట్లాడారు. సోషల్ మీడియాలో షేర్ చేసిన ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. సమంత చెప్పినదాని ప్రకారం, 20 ఏళ్ల వయసులో తాను గుర్తింపు కోసం పరుగులు పెట్టి, రెస్ట్ లేకుండా జీవితం గడిపేసిందని, ఆ ప్రక్రియలో తనను తాను కోల్పోయానని పేర్కొన్నారు. ప్రేమ అంటే ఏమిటో ఎవరూ చెప్పలేదు. కానీ 30 ఏళ్లకు వచ్చేసరికి మహిళలు చూసే ప్రతి విషయం భిన్నంగా ఉంటుంది. అందం, ఆలోచనల్లో మార్పు వస్తుంది" అని చెప్పారు. మనల్ని మనమే ప్రేమించుకోవడమే నిజమైన ప్రేమ అని ఇప్పుడు అర్థమైంది. నా ఆలోచన విధానాన్ని పూర్తిగా మార్చుకున్నాను. గతంలో చేసిన తప్పుల జ్ఞాపకాలను మోయడం మానేశాను. ప్రతి అమ్మాయి కూడా ఇలాగే ముందుకు సాగాలని కోరుకుంటున్నాను" అంటూ భావోద్వేగంగా మాట్లాడారు.ఇక అభిమానులకు పలు విషయాల గురించి సూచించిన సమంత.. జీవితాన్ని ఆస్వాదించండి, పరుగు తగ్గించండి. మీరు మీలా ఉన్నప్పుడే గర్వంగా, ధైర్యంగా, ఆనందంగా ఉండగలరు. అప్పుడే నిజమైన స్వేచ్ఛ అనుభూతి వస్తుంది" అని చెప్పారు.ఈ వ్యాఖ్యలతో సమంత చైతన్యతో విడాకుల తర్వాత ఎదుర్కొన్న ఒత్తిడి నుంచి బయటపడే ప్రయత్నం చేస్తోందని, ఇంకా పూర్తిగా తేరుకోలేదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అయితే ఆమె చెప్పిన మాటల్లో కొత్త ఆత్మవిశ్వాసం కనిపిస్తోంది. కెరీర్ మొదట్లో ఎన్నో ఇబ్బందులు పడ్డ సమంత ఆ తర్వాత మెల్లగా నిలదొక్కుకొని స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. పెద్ద హీరోలతో సినిమాలు చేస్తూ ఓ రేంజ్‌కి వెళ్లిన తర్వాత అక్కినేని హీరో నాగ చైతన్యని వివాహం చేసుకుంది. నాలుగేళ్ల తర్వాత ఎందుకో వారిరివురు విడిపోయారు. ఇప్పటికీ వారి విడాకులకి సంబంధించి క్లారిటీ లేదు. ఇక మయోసైటిస్ బారిన పడి చాలా ఇబ్బందులు ఎదుర్కొన్న సమంత క్రమంగా కోలుకొని కెరీర్‌పై ఫోకస్ పెట్టింది. ఫ్యామిలీ మ్యాన్, సిటాడెల్: హనీ, బన్నీ లాంటి సినిమాలతో సమంత క్రేజ్ బాలీవుడ్‌కి కూడా పాకింది. ప్రస్తుతం నిర్మాతగా కూడా సత్తా చాటుతుంది.

## తండ్రి అడుగుజాడల్లో అజిత్ కుమారుడు

తన విజయాల వెనుక భార్య షాలిని హస్తం ఎంతో ఉందని చెబుతూ ప్రముఖ తమిళ నటుడు అజిత్ కుమార్ తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. భార్య షాలిని సహకారం లేకపోతే తాను ఇంతదూరం రావడం సాధ్యపడేదికాదని అజిత్ స్పష్టంగా పేర్కొన్నారు. తన కుమారుడు గో-కార్టింగ్ ప్రారంభించిన విషయాన్ని వెల్లడించిన అజిత్, "అతను రేసింగ్‌ను కొనసాగిస్తాడో లేదో అతడే నిర్ణయించాలి. సినిమాలు అయినా, రేసింగ్ అయినా నేను నా అభిప్రాయాలను పిల్లలపై రుద్దను. వారు తమ ఇష్టమైన దారిని ఎంచుకోవాలి. వారికి నేను పూర్తి మద్దతు ఇస్తాను," అని అన్నారు.

## నేచురల్స్ లుక్స్‌లో డింపుల్



అందం అభినయం ఉన్నా కూడా చాలా మంది హీరోయిన్స్ అదృష్టం కలిసి రాక రేస్ లో వెనకపడుతున్నారు. సినిమా అవకాశాలు అందుకుంటున్నా కూడా సరైన హిట్స్ లేక స్టార్ డమ్ తెచ్చుకోలేకపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేక పోతున్నారు. వారిలో డింపుల్ హయాతి ఒకరు. అందం అభినయం ఉన్న ఈ గ్లామర్ బ్యూటీ తన వయ్యారంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఇక తెలుగు, తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసింది. కానీ అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. హీరోయిన్ గానే కాదు.. గెస్ట్ రోల్స్ చేసింది. అలాగే స్పెషల్ సాంగ్ కూడా చేసింది.. అయినా స్టార్ డమ్ అందుకోలేకపోయింది. డింపుల్ హయాతి 2017లో 'గల్ఫ్' సినిమాతో సినీరంగంలోకి వచ్చింది. ఆతర్వాత 2019లో యురేక సినిమాలో నటించింది. అయినా కూడా గుర్తింపు రాలేదు. అదే సమయంలో వరుణ్ తేజ్ నటించిన 'గద్దలకొండ గణేష్' సినిమాలో 'జర్ర జర్ర ' పాటలో నటించింది. ఈ పాటలో హాట్ లుక్ లో మెరిసి ఆకట్టుకుంది. ఆతర్వాత రవితేజ నటించిన ఖిలాడీ సినిమాలో మరోసారి తన గ్లామర్ తో ఆకట్టుకుంది. చివరిగా రామబాణం అనే సినిమాలో కనిపించింది. కానీ ఈ సినిమా కూడా హిట్ అవ్వలేదు. ఇక ఇప్పుడు యంగ్ హీరో శర్వానంద్ తో కలిసి నటిస్తుంది డింపుల్. బోగి అనే టైటిల్ తో తెరకెక్కుతున్న సినిమాలో డింపుల్ హీరోయిన్ గా ఎంపికైంది. ఇటీవలే ఈ సినిమా నుంచి గ్లింప్స్ విడుదల చేశారు. ఈ సినిమాపై డింపుల్ ఆశలు పెట్టుకుంది.

## నందమూరి తారకరత్న జ్ఞాపకాల్లో అలేఖ్యా



ఒకటో నంబర్ కుర్రాడు' సినిమాతో హీరోగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టాడు నందమూరి తారకరత్న. ఎన్నో సినిమాల్లో కథానాయకుడిగా నటించి మెప్పించారు. కేవలం హీరోగానే కాకుండా విలన్ గానూ అదరగొట్టాడీ నందమూరి హీరో. అమరావతి సినిమాలో తారకరత్న విలనిజానికి ఏకంగా నంది అవార్డు కూడా వచ్చింది. తాత ఎన్టీఆర్ లాగే సినిమాలతో పాటు రాజకీయాల్లోనూ రాణించాలనకున్న తారకతర్న ఊహించని విధంగా చిన్న వయసులోనే ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయాడు. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు నారా లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొన్న అతను గుండెపోటుకు గురయ్యాడు. సుమారు 23 రోజుల పాటు ఆస్పత్రిలో చికిత్స పొందిన తర్వాత 2023 ఫిబ్రవరి 18 శివరాత్రి రోజున తుదిశ్వాస విడిచాడు. తారకరత్న మరణంతో నందమూరి కుటుంబ సభ్యులు, అభిమానులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఇక ప్రేమించి పెళ్లి చేసుకున్న అతని భార్య అలేఖ్యా రెడ్డి ఇప్పటికీ ఈ విషాదాన్ని జీర్ణించుకోలేకపోతోంది. నిత్యం తారకరత్న తో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకుంటూ జీవితాన్ని గడుపుతోంది. తాజాగా మహాలయ అమావాస్య సందర్భంగా తన ముగ్గురు పిల్లలతో కలిసి తారకరత్నకు నివాళులర్పించింది. అనంతరం ఇందుకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసి ఎమోషనల్ అయ్యింది. నా మనసులో భరించలేని బాధ ఉంది. అది ఎప్పటికీ మానిపోని గాయమని తెలుసు. నీ కళ్లు శాశ్వతంగా మూసుకున్న తర్వాతే నీ కోరిక నెరవేరింది. అదే క్షణంలో మిగతావన్నీ కూడా నీతో పాటే వెళ్లిపోయాయి. ప్రస్తుతం నాకు బాధ కలిగించే రోజుల్లో.. నీ కథను తిరిగి వ్రాయడానికి చాలా ఆసక్తిగా ఉన్న ప్రపంచంలో ప్రయాణిస్తున్నా. కాలం గడిచే కొద్దీ నిన్ను మరింతగా మిస్ అవుతున్నా. కొన్ని రోజుల పాటు ఊపిరి పీల్చుకోవడానికి చాలా కష్టంగా అనిపించింది. దుఃఖం నా గొంతును చుట్టుకున్నట్లు, నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నట్లుగా.. అయినప్పటికీ నేను ఆశను వదులుకోను.. ఎందుకంటే నీ గుండె చప్పుడు ఇప్పటికీ నాలో బతికే ఉంది. అది ఎన్నటికీ నిన్ను గుర్తు చేస్తుంది' అంటే తన భర్తపై తనకున్న ప్రేమకు అక్షర రూపమిచ్చింది తారకరత్న. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. నందమూరి అభిమానులు అలేఖ్యా రెడ్డికి ధైర్యం చెబుతూ కామెంట్స్ పెడుతున్నారు.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com